చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## నేడు బీసీ రక్షణ చట్టంపై కీలక భేటీ

- వివరాలు 9 లో..



# అన్నదాతకు కూటమి భరోసా!

- 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్ల జమ
- ఒక్కో రైతుకు ఏటా రూ.20 వేలు అందించి అండగా నిలిచాం
- వ్యవసాయానికి అండగా  త్వరలో ఏఐ అగ్రానమిస్ట్ సేవలు
- గత పాలకులు తప్పులుచేసి గ్యాగ్ ఆర్డర్లు తెచ్చుకోవటం సిగ్గుచేటు
- పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ మూడోవిడత నిధుల విడుదలలో సీఎం చంద్రబాబు

2

*"ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకుతోడు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు ఈ ఏడాది రైతులకు అందించాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, మేము ఆ మొత్తాన్ని రెట్టింపుకంటే ఎక్కువ చేసి ఇస్తున్నాం. ఈ ఒక్క విడతలోనే రాష్ట్ర వాటాగా రూ.1,874 కోట్లు విడుదల చేశాం. మొత్తం మూడు విడతల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.8,985 కోట్లు జమ చేశాం. వచ్చే వారం రోజుల్లో ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతిధులు వచ్చి మీ యోగక్షేమాల్ని అడిగి తెలుసుకుంటారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావంవల్ల అరటి, గుడ్లులాంటి వ్యవసాయ, పౌల్ట్రీ ఉత్పత్తులకు ఇబ్బందిఏర్పడుతోంది. ప్రత్యామ్నాయ మార్కెట్లను పరిశీలిస్తున్నాం"*



## రూ.119 కోట్లతో టీసీసీ!

4

- తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి కేబినెట్ క్లియరెన్స్
- భూకేటాయింపులపై సబ్‌కమిటీ ప్రతిపాదనలకు ఓకే
- వర్కింగ్ ఉమెన్ కోసం మిషన్ శక్తికింద 'సఖీ నివాస్'లు
- సీఎం చంద్రబాబు సారథ్యంలో మంత్రిమండలి భేటీ
- అజెండాలోని అంశాలను చర్చించి ఓకే చేసిన కేబినెట్
- మంత్రుల పనితీరుపై సీఎం దిశానిర్దేశం
- ఎల్పీజీ కొరత అధిగమించేందుకు నిరంతర పర్యవేక్షణ
- ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలివ్వనున్న సీఎం



## ఐటీ.. బిట్స్ ప్లాన్!

- మంత్రి లోకేష్ ఎదుట నిర్మాణ ప్రణాళిక
- కోర్సులనూ వివరించిన బిట్స్ పిలానీ బృందం
- క్యాంపస్‌ను త్వరగా ప్రారంభించాలన్న మంత్రి లోకేష్

5

బడి భోజనం బాగాలేకపోతే

## కఠినచర్యలు

- ప్రతిరోజూ ఒక టీచర్ భోజన నాణ్యత పరీక్షించాలి
- సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థ
- ఎమ్మెల్యేలు వారానికి ఒక స్కూల్లో నాణ్యతపై ఆరాతీయాలి
- మధ్యాహ్న భోజన పథకంపై సమీక్షలో మంత్రి నారా లోకేష్


4



## వైసీపీ ఆటలిక సాగవు

- ప్రజలను భ్రమలో పెట్టేందుకే అసత్య ఆరోపణలు: జనార్ధన్‌రెడ్డి
- జువ్వలదిన్నె అభివృద్ధిపై వైసీపీ కుట్రలు సిగ్గుచేటు: కొల్లు

6




గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో 'అన్నదాత సుఖీభవ' ప్రజావేదిక సభలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

# అన్నదాతకు కూటమి భరోసా!

- 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్ల జమ
- ఒక్కో రైతుకు ఏటా రూ.20 వేలు అందించి అండగా నిలిచాం
- వ్యవసాయానికి అండగా త్వరలో ఏఐ అగ్రానమిస్ట్ సేవలు
- గత పాలకులు తప్పులుచేసి గ్యాగ్ ఆర్డర్లు తెచ్చుకోవటం సిగ్గుచేటు
- పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ మూడోవిడత నిధుల విడుదలలో సీఎం చంద్రబాబు




గన్నవరం (చైతన్య రథం): రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఏడాదిలో ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గౌహతీ నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్‌గా వీక్షించారు. ప్రధానమంత్రితో కలిసి సీఎం రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతులకు రూ.2,670 కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకుతోడు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు ఈ ఏడాది రైతులకు అందించాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, మేము ఆ మొత్తాన్ని రెట్టింపుకంటే ఎక్కువ చేసి ఇస్తున్నాం. ఈ ఒక్క విడతలోనే రాష్ట్ర వాటాగా రూ.1,874 కోట్లు విడుదల చేశాం. మొత్తం మూడు విడతల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.8,985 కోట్లు జమ చేశాం. వచ్చేవారం రోజుల్లో ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతిధులు వచ్చి మీ యోగక్షేమాల్ని అడిగి తెలుసుకుంటారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావంవల్ల అరటి, గుడ్లులాంటి వ్యవసాయ, పౌల్ట్రీ ఉత్పత్తులకు ఇబ్బంది ఏర్పడుతోంది. ప్రత్యామ్నాయ మార్కెట్లను పరిశీలిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## అగ్రిటెక్ -భవిష్యత్ వ్యవసాయం

"నేను రైతు బిడ్డను, వ్యవసాయంపై నాకు పూర్తి అవగాహన ఉంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సుస్థిరం చేశాం. ఇప్పుడు రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి కంకణం కట్టుకున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేశారు. ఇప్పుడు మళ్ళీ రూ.1000 కోట్లతో దానిని నిర్మిస్తున్నాం. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం.


వ్యవసాయంలో ఆధునీకరణ తీసుకురావడమే మా లక్ష్యం. డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లడం, డ్రిప్ ఇరిగేషన్ వంటి సాంకేతికతను ప్రోత్సహిస్తున్నాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయబోతున్నాం. ఇది రైతులకు ఆధునిక సాగు పద్ధతుల్లో మెరుగైన సలహాలిస్తుంది. అలాగే ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేస్తాం. మేము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తెచ్చాం. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూ. 1.50 కే ఇస్తున్నాం. సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లను తప్పకుండా అమలు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.




## ధార్మిక సంస్థల పవిత్రతపై రాజీ లేదు

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి గత పాలకులు ఘోర తప్పిదం చేశారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తప్పులు చేసి, పాపాలు చేసి, వాటి గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టులకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్లు తేవడం అలవాటుగా మార్చుకున్నారని ఆక్షేపించారు. వివేకా హత్య విషయంలోనూ ఇలాగే చేశారని .. తప్పు చేసిన వారు ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ బాలశౌరి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.










ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో పర్యటించారు. అన్నదాత సుఖీభవ 3వ విడత నిధుల్ని రాష్ట్రంలోని రైతులకు సూరంపల్లినుంచి విడుదల చేశారు. అంతకు ముందు స్థానిక రైతులు సాగు చేస్తోన్న పంటలను పరిశీలించారు. టమోటా, వంకాయ పంటలను సాగు చేస్తోన్న తోట వడ్డీకాసులు కుటుంబంతో మాటామంతీ సాగించారు. వారితోపాటు టమోటా పంటవద్దకు వెళ్లి పంటను పరిశీలించారు. డ్రిప్పుతో సాగు చేస్తూ మొక్క దశలో ఉన్న వంగ తోటను పరిశీలించారు. రెండెకరాల్లో తాను వంగ పంట సాగు చేపట్టినట్టు రైతు వడ్డీకాసులు సీఎంకు తెలిపారు. పంటకయ్యే పెట్టుబడి, వచ్చే దిగుబడి గురించి రైతు దంపతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుళిమిల్లి లక్ష్మణరావు అనే యువ రైతువద్దకు వెళ్లారు. పంటల్లో డ్రోన్ వినియోగంవల్ల కలిగే ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. సాంప్రదాయ పిచికారీకి, డ్రోన్‌తో స్ప్రేచేసే దానికీ మధ్య సమయం, శ్రమలో ఉన్న వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు.













# రూ.119 కోట్లతో టీసీసీ!



- తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి కేబినెట్ క్లియరెన్స్
- భూకేటాయింపులపై సబ్‌కమిటీ ప్రతిపాదనలకు ఓకే
- వర్కింగ్ ఉమెన్ కోసం మిషన్ శక్తికింద 'సఖీ నివాస్'లు
- సీఎం చంద్రబాబు సారథ్యంలో మంత్రిమండలి భేటీ
- అజెండాలోని అంశాలను చర్చించి ఓకే చేసిన కేబినెట్
- మంత్రుల పనితీరుపై సీఎం దిశానిర్దేశం
- ఎల్పీజీ కొరత అధిగమించేందుకు నిరంతర పర్యవేక్షణ
- ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలివ్వనున్న సీఎం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి
- మార్చి 16న అన్ని జిల్లాల్లో అమరజీవి జయంత్యుత్సవాలు
- నీటిపన్ను వసూలుపై జలవనరుల శాఖకు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): సచివాలయం, హెచ్‌డీ టవర్ల నిర్మాణాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్లకు పరిపాలనా అనుమతులిచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

### క్యాబినెట్ నిర్ణయాలు

- రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం.
- రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదనలకు ఆమోదం.
- 300మంది హెడ్ కానిస్టేబుళ్ల పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ ప్రతిపాదనకు ఆమోదం.
- చిన్న పరిశ్రమలకు ఊతమిస్తూ దాదాపు 17 వేలమందికి ఉపాధి లభించేలా చర్యలు.
- 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్లు ఆర్థిక వనరులు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం.
- ఎస్ఆర్ఎ పట్టాదారులకు రాయితీలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం.
- మిషన్ శక్తి కింద ' సఖీ నివాస్' పేరిట పనిచేసే మహిళల కోసం క్రెచ్ సౌకర్యాలతో హాస్టళ్లు.
- తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం.
- ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం
- పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం.
- పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్ అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.3.47 కోట్లు కేటాయింపు.
- పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి.
- ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు.

క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఈ నివేదిక ఆధారంగా 2026-2027 ఏడాదిలో పని తీరు మెరుగుపరచుకోవాల్సి ఉంటుందని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నివేదికలో లక్ష్యాలు సాధించడం, ఫైల్స్ క్లియరెన్స్, కేంద్ర నిధులు వినియోగం, పథకాల అమలువంటి అంశాలు రహస్య నివేదికలో ఉంటాయని ఆయన వివరించారు.

ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు. అందుకు రైతులను ముందస్తుగా సమాయత్తం చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వెలుగొండ ఫేజ్-1 ఈ ఏడాది జూన్‌నాటికి పూర్తి చేస్తామన్నారు. కృష్ణా నది కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలను పటిష్ట పరచాలని ఆదేశించారు.

### ఎన్నిక ఏదైనా గెలుపు మనదేకావాలి..

ఆంధ్రప్రదేశ్‌లో మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటివరకూ జరిగిన అన్ని ఎన్నికల్లో మనమే గెలిచామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఎన్నిక ఏదైనా మనమే గెలవాలంటూ మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

మార్చి 16న అన్ని జిల్లాల్లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం కోసం మంత్రి సవిత ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు సాగుతున్న వేళ.. ప్రజలు ఇబ్బంది పడకుండా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ కమిటీలో మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ ఉంటారన్నారు.

పంచాయతీలు మాదిరిగా జలవనరుల శాఖ కూడా నీటి పన్ను వసూలు చేయాలని ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సీఎం సూచించారు. మీరు చేసిన పనిని.. మీడియాకు చెప్పుకోవడంలో ఫెయిల్ అవుతున్నారంటూ మంత్రులకు సీఎం చంద్రబాబు హితబోధ చేశారు. ఇప్పటివరకూ ప్రభుత్వాన్ని స్థిరత్వానికి తీసుకువచ్చామని, ఇక ఇప్పుడు టేక్ ఆఫ్ చేయాలని తెలిపారు. అందరూ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. అప్పుడు మాత్రమే శాఖల్లో లక్ష్యాన్ని చేరుకుంటారని మంత్రులు, ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## బడి భోజనం బాగాలేకపోతే

# కఠినచర్యలు



- ప్రతిరోజూ ఒక టీచర్ భోజనం నాణ్యత పరీక్షించాలి
- సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థ
- ఎమ్మెల్యేలు వారానికి ఒక స్కూల్లో నాణ్యతపై ఆరాతీయాలి
- లీప్‌యాప్ ద్వారా పిల్లల తల్లిదండ్రులు వివరాలు
- అపర అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరిట నడుస్తున్న పథకంపై కుట్రలు చేసినా, నాణ్యత తగ్గినా కఠినచర్యలే
- మధ్యాహ్న భోజన పథకంపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలకు బడిలో పెట్టే భోజనం రుచి, శుచి, నాణ్యత, పోషక విలువలు తగ్గితే, బాధ్యులపై చర్యలు తప్పవని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. మైలవరంలో అధ్వాన భోజనమంటూ పిల్లలతో డ్రామా ఆడించిన హెడ్మాస్టర్ ఉదంతంతో విద్యాశాఖాధికారులతో మంత్రి ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని తారక రామానగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బాగాలేదని స్వయంగా హెచ్ఎం జాన్ విద్యార్థులను తప్పుదారి పట్టించి, కుట్రపూరితంగా సోషల్ మీడియా ద్వారా పథకంపై దుష్ప్రచారం చేశారని తమ దర్యాప్తులో తేలిందని అధికారులు మంత్రికి వివరించారు. ఇటు వంటి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని మంత్రి సూచించారు. మన పిల్లలకుపెట్టే భోజనానికి ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో,అంతకంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

భోజనం సిద్ధమయ్యాక ప్రతీరోజూ ముందుగా ఒక టీచర్ నాణ్యత చూడాలని, బాగుందని నిర్ధారించాక విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. సమూల మార్పు కోసం త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. వారంలో ఒకరోజు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో ఏదోక స్కూలుకి వెళ్లి మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి తినాలని కోరారు. దీనివల్ల లోటుపాట్లు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలు భోజనం గురించి తల్లిదండ్రులకు చెబితే, వారు వెంటనే లీప్ యాప్ ద్వారా ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ అందించాలని విజ్ఞప్తి చేశారు. అపర అన్నపూర్ణమ్మ డొక్కాసీతమ్మ పేరుతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఏ చిన్న నిర్లక్ష్యాన్ని క్షమించేది లేదని తేల్చి చెప్పారు. అలాగే ఎవరైనా వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం పథకంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే కఠినచర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

# ఇటీ.. బిట్స్ ప్లాన్!

- మంత్రి లోకేష్ ఎదుట నిర్మాణ ప్రణాళిక
- కోర్సులనూ వివరించిన బిట్స్ పిలానీ బృందం
- క్యాంపస్‌ను త్వరగా ప్రారంభించాలన్న మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): అమరావతిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పిలాని ఏఐ ప్లస్ క్యాంపస్ నిర్మాణానికి సంబంధించిన ప్లాన్లను విద్య, ఐటీ,ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్ చెన్నవీర్,బీఎస్ సహాని శుక్రవారం ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ను కలిసి బిట్స్ ఏఐ క్యాంపస్ ప్లాన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ... ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి క్యాంపస్‌లో ఉంటాయని తెలిపారు. "రెండు దశల్లో 7వేలమంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నాం. ఈ క్యాంపస్‌పై వచ్చే ఐదేళ్లలో వెయ్యికోట్ల పెట్టుబడి పెడతాం" అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా నెక్ట్స్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్,రెన్యూవబుల్‌ఎనర్జీవంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నాం. అమరావతి బిట్స్ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోంది. అధునాతన సాంకేతికలతోపాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణవంటి కోర్సులు కూడా ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు బిట్స్ ప్రతినిధులు తెలిపారు. బిట్స్ నిర్మాణ ప్లాన్లను పరిశీలించిన మంత్రి లోకేష్ సంతృప్తి వ్యక్తంచేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు.






*తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.*

## హెచ్‌జె దొర మృతిపట్ల సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్య రథం): ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ హెచ్‌జె దొర మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ..



"ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ హెచ్‌జె దొర మృతి చెందారన్న వార్త దిగ్భ్రాంతికి గురి చేసింది. ఏపీ పోలీస్‌కు బ్రాండ్ క్రియేట్ చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఎన్టీఆర్ దగ్గర ఇంటెలిజెన్స్ అధికారిగా, నా హయాంలో రాష్ట్ర డీజీపీగా దొర చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. నాడు రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న నక్సల్ సమస్య పరిష్కారంలో ఎంతో సమర్ధవంతంగా వ్యవహరించారు. హెచ్‌జె దొర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

## 'చిన్నారి కంటి సంరక్షణ' ప్రశంసనీయం: లోకేష్

అమరావతి (చైతన్య రథం): ఎంపీ సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో "చిన్నారి కంటి సంరక్షణ"లో భాగంగా ఏలూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోడుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం ప్రశంసనీయమని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు పెడుతూ.. "ఏలూరు నియోజకవర్గంలోని 60 ప్రభుత్వ పాఠశాలల్లో 11వేలమందికి పైగా విద్యార్థులను నేత్ర వైద్య నిపుణులు పరీక్షించి.. చికిత్సకు అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు పంపిణీ చేసిన ఎంపీ సానా సతీష్‌బాబుకి, వైద్య బృందానికి, వాలంటీర్లకు అభినందనలు" అని పేర్కొన్నారు.

# హెచ్‌సీలకు ప్రత్యేక పదోన్నతులు

- చొరవ చూపించి ఇచ్చిన మాట నిలుపుకున్న లోకేష్
- ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించిన సిబ్బంది
- అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా 300 మందికి పదోన్నతులు
- మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన హెడ్ కానిస్టేబుళ్లు



అమరావతి (చైతన్య రథం): సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువస్తే అండగా ఉంటానంటూ భరోసా ఇస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. ఏళ్ల తరబడి పెండింగ్‌లోవున్న తమ పదోన్నతుల సమస్య పరిష్కరించాలంటూ ప్రజాదర్బార్‌లో తనను కలిసి ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుళ్లు చేసిన విజ్ఞప్తిపట్ల మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. వారికి అండగా నిలిచారు. మంత్రి లోకేష్ చొరవతో ఏపీఎస్పీలో హెడ్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా 300మందికి పదోన్నతులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పోలీస్ శాఖలోని సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తూ 2014–19 మధ్య ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.అయితే కొన్ని సాంకేతిక కారణాలు, ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో ఏపీఎస్పీ సిబ్బందికి మాత్రం పదోన్నతులు నిలిచిపోయాయి.తర్వాత వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన లేదు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసిన సిబ్బంది.. తమ సమస్య పరిష్కరించాలంటూ విన్నవిం చారు. అండగా ఉంటామంటూ మంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన మాట నిలుపుకుంటూ పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించి అమలులో చొరవ చూపారు. పదోన్నతులు కల్పించి 300మంది కుటుంబాల్లో ఆనందం నింపడంపట్ల ఏపీఎస్పీ పోలీసు సిబ్బంది మంత్రి లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్‌రంగ వెలుగులకు ఇదే సాక్ష్యం

### కొత్త చరిత్ర సృష్టించిన జెన్ కోకు అభినందనలు: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రికార్డు స్థాయిలో ఒక్కరోజే 6160 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తితో కొత్త చరిత్ర సృష్టించిన ఆంధ్రప్రదేశ్ పవర్‌జనరేషన్ కార్పొరేషన్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "కూటమి ప్రభుత్వ 20నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యం. జెన్కో ప్రాజెక్టుల గరిష్ట సామర్థ్యం 6610 మెగావాట్లు కాగా... ఈనెల 11న 6160 ఉత్పత్తితో 93.19 శాతం ఉత్పత్తిని చేరుకోవడం గొప్ప విషయం. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్ కో ప్లాంట్ల కార్మికులకు, ఉద్యోగులకు, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి శుభాకాంక్షలు. విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో సాధించే అద్భుత విజయాలతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

## ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా లిసా గిల్ ప్రమాణ స్వీకారం



అమరావతి (చైతన్య రథం): ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాలులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఆమెతో ప్రమాణం చేయించారు. ఏపీ హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో రెండోస్థానంలో కొనసాగుతారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె చరిత్ర పుటలకెక్కనున్నారు.

చైతన్యరథం

# వైసీపీ ఆటల ఇక సాగవు

- ప్రజలను భ్రమలో పెట్టేందుకే అసత్య ఆరోపణలు
- జువ్వలదిన్నె అభివృద్ధిపై వైసీపీ కుట్రలు సిగ్గుచేటు
- రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా అడ్డుకునే కుట్ర
- జువ్వలదిన్నెను పూర్తిచేసి మత్స్యకారులకు అంకితమిస్తాం
- దేశ రక్షణ రంగానికి కీలకం.. అటానమస్ షిప్ బిల్డింగ్
- జగన్ కుతంత్రాలపై మంత్రులు కొల్లు, జనార్ధన్ రెడ్డి ధ్వజం




అమరావతి (చైతన్యరథం): ఏపీలో నేడు పెట్టుబడుల అనుకూల వాతావరణం ఉండటం, భారీగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడాన్ని ప్రతిపక్షం జీర్ణించుకోలేక దుష్ప్రచారం చేస్తోందని గనులు, భూగర్భవనరుల మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్ అండ్ బీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రవేట్‌పరం చేస్తున్నారంటూ ప్రతిపక్షం చేస్తున్న విమర్శల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు.. నేడు సచివాలయం 5 బ్లాక్‌లోని పబ్లిసిటీ సెల్‌లో నిర్వహించిన మీడియా సంయుక్త సమావేశంలో ఇరువురు మంత్రులూ మాట్లాడారు. జగన్‌రెడ్డి దుర్మార్గాలపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. జువ్వలదిన్నె అభివృద్ధిపై జగన్‌రెడ్డి కుట్రలు సిగ్గుచేటన్న మంత్రులు.. రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... "జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రైవేట్‌పరం చేస్తున్నారన్న వార్తలు పూర్తిగా అవాస్తవం. ఫిషింగ్ హార్బర్ ఇప్పటికీ ప్రభుత్వ మత్స్య శాఖ ఆధ్వర్యంలోనే కొనసాగుతోంది. మొత్తం 114 ఎకరాల 13 సెంట్ల హార్బర్ భూమిలో కేవలం 7 ఎకరాలు మాత్రమే సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌కు కేటాయించాం. ఈ ఫిషింగ్ హార్బర్‌లో తీరం అనుసంధానం, టెక్నాలజీ కోసం ఆ భూమి ఇస్తున్నామని.. మిగిలిన 22 ఎకరాలు సంస్థకు బయటే ఇచ్చామన్నారు. మత్స్యకారులకు ఆధునిక కమ్యూనికేషన్, వాతావరణ సమాచారం అందించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఉపగ్రహాలు, డ్రోన్లు, ఆధునిక టెక్నాలజీ ద్వారా సముద్రంలో ఉన్న మత్స్యకారులకు అదనపు సమాచారం అందనుందన్నారు.

### రాష్టానికి పరిశ్రమలు రాకుండా వైసీపీ కుట్ర

రాష్ట్రంలో దాదాపు రూ.2500-3000 కోట్ల పెట్టుబడితో సాగర్ డిఫెన్స్ పరిశ్రమ రాబోతోందని మంత్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం వైసీపీ నేతలకు ఇష్టం లేదని, అడ్డుకోవాలనే కుతంత్రంతో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్ బ్రాండ్‌లను చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారన్నారు. సింగిల్ విండో విధానంలో పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న పోర్టులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

### జువ్వలదిన్నెను పూర్తి చేసి, మత్స్యకారులకు అంకితమిస్తాం

ఫిషింగ్ హార్బర్‌వల్ల మత్స్యకారులకు ప్రయోజనమే తప్ప, ఎలాంటి నష్టాల వాటిల్లవని మంత్రి జనార్ధన్ రెడ్డి భరోసానిచ్చారు. స్థానికంగా మత్స్యకారులతో ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు తీసుకున్నామన్నారు. హార్బర్‌లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి త్వరలో మత్స్యకారులకు అంకితం చేస్తామని మంత్రి చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హర్బర్ వద్ద ఇంకా ఏమీ జరగకుండానే ప్రవేట్‌పరం అవుతుందని చెప్పడానికి వైసీపీ నేతలకు సిగ్గు, శరం ఉండాలన్నారు.

### కప్పంకోసం బెదిరించే ప్రభుత్వం మాది కాదు

స్థానిక ప్రజల ప్రయోజనాల మేరకే కూటమి ప్రభుత్వం నిర్ణయాలుంటాయి తప్ప, ఆదాయాల కోసం, కమీషన్ల కోసం, పరిశ్రమలను కప్పం కట్టమని బెదిరించే ప్రభుత్వం మాది కాదు. నేడు విశాల సముద్రతీరం ఉన్న మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల కంపెనీలు తరలివస్తున్నాయి. సముద్రతీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా ఆహ్వానిస్తున్నాం. మారిటైమ్ రంగంలో దేశంలో ఏ రాష్ట్రానికి రానన్నీ పెట్టుబడులు, ఏపీకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. జైలుకు పోవడానికి రెడీగా ఉన్న జగన్‌రెడ్డి... పారిశ్రామికవేత్తలను జైల్లో పెడతానని బెదిరింపులకు పాల్పడటం విడ్డూరం. సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తల వరకు అందరినీ ప్రతిపక్ష నేతలు బెదిరిస్తున్నారన్నారని మంత్రి జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రగతిని అడ్డుకుంటే.. ఉపేక్షించేది లేదు

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... "జువ్వలదిన్నె హార్బర్ వద్ద అటానమస్ మారిటైం షిప్ యార్డ్ నిర్మాణంపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి, పరిశ్రమలు ఏర్పాటు చేస్తుంటే అడ్డగోలు ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక ప్రగతి దిశగా కీలకమైన అడుగులు వేస్తున్నాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.03 శాతం ఏపీకి రావడం కూటమి పాలనకు నిదర్శనం.

### దేశ రక్షణ రంగంలో కీలకంగా అటానమస్ షిప్ బిల్డింగ్ యూనిట్

అందులో భాగంగానే జువ్వలదిన్నె హార్బర్ వద్ద అటానమస్ షిప్ బిల్డింగ్ ఏర్పాటు చేస్తున్నాం. ఫిషింగ్, షిప్పింగ్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంతో మానవ రహిత నీటి ఉపరితల, నీటి లోపల నడిచే వాహనాలు తయారు చేయబోతున్నారు. ఈ యూనిట్ ద్వారా దేశ రక్షణ రంగంలోనూ విప్లవాత్మక మార్పులు సాకారమవుతాయి. అత్యాధునికమైన రక్షణ కవచం ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కలుగుతుంది.

### మత్స్యకారులు అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది

గత ఐదు ఐదేళ్లపాటు వేటకు వెళ్లి మరణించిన మత్స్యకారులకు పైసా చెల్లించలేదు. కానీ కూటమి అధికారంలోకి రాగానే 95 మందికి రూ.4.75 కోట్లు చెల్లించాం. మత్స్యకారుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేశాం. మత్స్య రంగానికి తోడ్పాటు అందించేలా పరిశ్రమల్ని తీసుకొచ్చి అండగా నిలుస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మత్స్యకారులను పారిశ్రామికంగా తోడుగా నిలుస్తున్నాం. అలాంటి ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి జగన్ రెడ్డికి, వారి ముఠా కాస్తైనా సిగ్గుపడాలని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు.

## మీ విజయగాథ స్ఫూర్తిదాయకం
## రైతు రోశయ్యకు సీఎం చంద్రబాబు ప్రశంస



*అమరావతి (చైతన్య రథం): భూమిని తల్లిలా భావించి... ప్రకృతి సేద్యంతో అద్భుతాలు సృష్టిస్తున్న గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామ రైతు రోశయ్యకు నా ప్రణామాలు అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ "ఎనభై ఏళ్ల వయసులో కేవలం 75సెంట్ల భూమిలో 52 రకాల పంటలు పండిస్తూ... నెలకు రూ.20 వేలకుపైగా ఆర్జిస్తున్న రోశయ్య విజయగాధ స్ఫూర్తిదాయకం. 2016లో ఏపీలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి నాడు తీసుకున్న చర్యలతో ప్రేరణపొంది ప్రకృతి సాగు మొదలుపెట్టిన రోశయ్య.. కృషితో సాధిస్తున్న విజయాలు ఆదర్శం. రోశయ్యకు హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు.*







## ఆహార భద్రత సూచీలో ఏపీ

# దేశంలో తొలి పదిస్థానాల్లో ఉండాలి

- తనిఖీ అధికారులు జడత్వాన్ని వీడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేయాలి
- పనిచేసే వారిని ప్రోత్సాహం.. చేయకుంటే తగు చర్యలు తప్పదు
- అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు
- ఆహార భద్రత శాఖ పనితీరుపై లోతైన సమీక్ష

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ఆహార భద్రత శాఖ తన పనితీరును క్రమంగా మెరుగుపరుచుకొని ఈ ఏడాది డిసెంబరునాటికి జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే తొలి పది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం చివరి (2024, మార్చి)గా ప్రకటించిన ర్యాంకింగులో ఏపీ 28వ స్థానంలో ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో తప్పకుండా మార్పురావాలని స్పష్టంచేశారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఫుడ్‌సేఫ్టీ శాఖ పనితీరు అధ్వాన్నంగా తయారైందని, ఈ పరిస్థితుల్లో మార్పురాకుండా ఉంటే ఇకపై ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నెలకోకసారి ఉన్నతాధికారులు, మూడు నెలలకోకసారి తాను ఫుడ్ సేఫ్టీ శాఖ పనితీరు సమీక్షిస్తానని వెల్లడించారు. ముఖ ఆధారిత హాజరు (ఎఫ్ఆర్ఎస్) ఆధారంగా చెల్లింపులు విధానాన్ని తప్పని సరిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజారోగ్య సంరక్షణలో కీలకంగా వ్యవహరించాల్సిన ఆహార భద్రత శాఖ పనితీరు బాగుంటేనే క్యాన్సర్‌వంటి కేసులు తగ్గుతాయని పేర్కొన్నారు. కీలకమైన శాఖలో పనిచేసే అధికారులు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, అలా లేని వారిని మార్చేయాలని ఉన్నతాధికారులకు మంత్రి స్పష్టంచేశారు. ఎవరికీవారు తమ పనితీరుపై నిత్యం ఆత్మపరిశీలన చేసుకోవాలని ఉద్యోగులు, అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో



ఒప్పందాలు కుదుర్చుకుని ఫుడ్ ల్యాబులు, ఇతర అభివృద్ధి చర్యల కోసం సుమారు రూ. 130 కోట్ల వరకు నిధులు పొందిందని వెల్లడించారు.

### విధులపట్ల అలక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా?

మంగళగిరిలోని కుంచనపల్లిలో ఉన్న డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఫుడ్ సేఫ్టీ శాఖ సమీక్షా సమావేశంలో జిల్లాల వారీగా పనితీరును నిశితంగా పరిశీలించారు. విధుల నిర్వహణ తీరు, నమూనాల సేకరణ, ఇతర అంశాల గురించి అధికారులను గుచ్చిగుచ్చి ప్రశ్నించారు. మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నమూనాల సేకరణలో తగ్గుదల విచారకరమన్నారు. జిల్లాలోని అధికారులు, ఇతర ఉద్యోగులు విధుల నిర్వహణలో తగిన శ్రద్ధ వహించడంలేదన్న విషయం స్పష్టమవుతోందని వెల్లడించారు మచిలీపట్నం, పల్నాడు, అన్నమయ్య, విశాఖ, కడపలోని ఎఫ్.ఎస్.ఒ.లు, చిత్తూరు, కర్నూలులోని ఎ.ఎఫ్ .సి.లు దూర ప్రాంతాల్లో నివాసాలు ఉంటుండడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఎఫ్ ఎస్ ఓల హాజరు పై పర్యవేక్షణ ఉన్న దాఖలాలు కనిపించడంలేదన్నారు. ఇటీవల వర్చువల్ సమావేశం జరిగితే పలువురు అధికారులు పనిచేసే చోటకాకుండా వేరేచోట ఉంటూ హాజరైన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని వెల్లడించారు. ముఖ ఆధారిత హాజరు నమోదు విధానాన్ని వెంటనే అమల్లోనికి తీసుకురావాలని అధికారులకు స్పష్టంచేశారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన పురస్కరించుకుని పరిశీలిస్తే పాల నమూనాల సేకరణ ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

### 8శాతం వరకు మాత్రమే కల్తీ నిర్ధారణ జరగడమేమిటి?

ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్లు ప్రతినెలా 12 నమూనాలు సేకరించడంలో ఎందుకు వెనుకబడుతున్నారని ప్రశ్నించారు. గడిచిన 11 నెలల్లో ప్రతి ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ 132 నమూనాలు తీయాల్సి ఉండగా కేవలం ఆరుగురు (40మందిలో) మాత్రమే లక్ష్యాన్ని చేరుకున్నారని తెలిపారు. జాతీయస్థాయిలో సేకరించిన నమూనాల్లో సగటున 20శాతం వరకు నాణ్యత లేదని నిర్ధారణ అవుతుండగా రాష్ట్రంలో ఇది కేవలం 8శాతం వరకు మాత్రమే ఉండడంలో అంతర్యమేమిటని కూడా నిలదీశారు. కేంద్రంనుంచి వచ్చిన 4 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ (వాహనాలు) ఎందుకు ఉపయోగించడం లేదని అధికారులను మంత్రి ప్రశ్నించారు. 150 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఫుడ్ ల్యాబుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు.

### ఆన్‌లైన్‌లో రిపోర్టింగ్ జరగాలి

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ కాగిత రహిత రిపోర్టింగ్ విధానాన్ని అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఏ స్థాయి లోనూ కేసులు పెండింగులో ఉండకుండా.. నిర్దేశిత గడువులోగా వాటిని పరిష్కరించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆహారభద్రత శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్దేశించిన ప్రోటోకాల్ మేరకు తనిఖీలు జరపాలని, కేసులు నమోదుచేయాలని స్పష్టంచేశారు. సురక్షిత ఆహారం తీసుకునే విషయంలో, తనిఖీల నిర్వహణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా ఫుడ్ లైసెన్సులు తీసుకుని తమ కార్యకలాపాలు కొనసాగించేలా కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరంగా నిఘా పెంచామని వెల్లడించారు.



# నైపుణ్యాభివృద్ధికి సరికొత్త బాట

- రాష్ట్రంలో త్వరలో 'గేమింగ్, ఈ-స్పోర్ట్స్' పాలసీ
- మంత్రి మండిపల్లితో సీఐఐ ప్రతినిధుల భేటీ
- గేమింగ్ రంగంలో పెట్టుబడులే అజెండా!

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గేమింగ్, ఈ-స్పోర్ట్స్ రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా నూతన గేమింగ్ పాలసీ తీసుకురావాలనే ప్రతిపాదనను పరిశీలిస్తోంది. శుక్రవారం అమరావతి సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) డైరెక్టర్ మణియార నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా భారత గేమింగ్ రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి పై మంత్రితో ప్రతినిధులు చర్చించారు. దేశంలో గేమింగ్, ఈ-స్పోర్ట్స్ రంగాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్నాయని డైరెక్టర్ మణియార వివరించారు. రాష్ట్రంలో నూతన పాలసీ ద్వారా పరిశ్రమలు, విద్యా సంస్థల అనుసంధానం, నైపుణ్య శిక్షణ వంటి అంశాలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యత: ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువతకు భారీగా ఉపాధి కల్పించే రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గేమింగ్, ఈ-స్పోర్ట్స్ వంటి ఆధునిక రంగాల్లో యువత ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

# అన్నదాతలకు అండగా నిలిచింది కూటమి ప్రభుత్వమే

- 'అన్నదాత సుఖీభవ' కింద రైతుల ఖాతాల్లో రూ.20 వేలు జమ
- రైతులకు భారీ సాయం అందుతున్నా వైసీపీ అసత్య ప్రచారం చేస్తోంది
- డిసెంబరు నాటికి భూ సమస్యలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం
- ఏపీ వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

మంగళగిరి (చైతన్యరథం): ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం కేవలం 20నెలల్లోనే అమలు చేసి అన్నదాతలకు అండగా నిలిచిందని ఏపీ వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను రాజుగా చూడాలనే సంకల్పంతో చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రకటించిందన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేలు సాయం అందించాలనే హామీని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మూడో విడతగా 46,85,838 మంది రైతులకు రూ.6వేలు చొప్పున మొత్తం రూ.8,935 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని వెల్లడించారు. రైతులకు ఇంత భారీ సాయం అందుతున్నా కూడా వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. వైసీపీ నేతలు గతంలో రూ.13వేలే ఇచ్చామని గొప్పగా చెప్పుకుంటూ, ఇప్పుడు రూ.20వేల సాయం అందిస్తున్న కూటమి ప్రభుత్వం ఏమీ చేయలేదని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమన్నారు. ఎన్నికల రాజకీయాల కోసం అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. వ్యవసాయం నిలవాలంటే రైతు గెలవాలనే దృక్పథంతో విత్తనం నుంచి విక్రయం వరకు వ్యవసాయాన్ని బలోపేతం చేసే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పంటల కొనుగోలులో కూడా పారదర్శ క విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. వైసీపీ హయాంలో రైతులు తమ పంటలకు డబ్బులు పొందడానికి మూడు నుంచి నాలుగు నెలలు వేచి చూడాల్సి వచ్చేదని గుర్తు చేశారు.

### రైతుల అభివృద్ధికి ఉపయోగపడే విలువైన సూచనలివ్వండి

వైసీపీ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయి అనేక ఆత్మహత్యలను రాష్ట్రం చూసిందన్నారు. జగన్ నిర్లక్ష్య పాలనలో రైతులకు సరైన భరోసా లేకపోవడం, పంటలకు గిట్టుబాటు ధరలు అందకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సాంకేతికతను వ్యవసాయంలో ప్రవేశపెట్టి యువత కూడా ఉద్యాన,



ప్రకృతి వ్యవసాయం వైపు రావడానికి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి భూ సమస్యలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని తెలిపారు. వైసీపీ అసత్యాలు, అర్ధ సత్యాలు ప్రచారం చేయకుండా రైతుల అభివృద్ధికి ఉపయోగపడే విలువైన సూచనలు ఇవ్వాలని శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# నిబద్ధతతో పని చేయాలి

**31 మంది కొత్త అధికారులకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దిశానిర్దేశం**

అమరావతి (చైతన్యరథం): కార్మిక శాఖను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కొత్తగా ఎంపికైన 28 మంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం నియామక పత్రాలను అందజేశారు. అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ఆయన వారికి దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు ఈ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పరిశ్రమలు, కార్మికుల మధ్య సమతుల్యతను పాటిస్తూ కార్మిక చట్టాల అమలులో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికీ అందేలా చూడాలన్నారు. అసంఘటిత రంగ కార్మికుల నమోదు, వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి న్యాయం జరిగేలా కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

"రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిది. పరిశ్రమల వృద్ధి, కార్మిక సంక్షేమం రెండూ సమాంతర రంగా సాగినప్పుడే రాష్ట్రం పురోగమిస్తుంది. కొత్తగా నియమితులైన అధికారులు విధుల్లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి" అని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో కార్మిక శాఖ కమిషనరు గంధం చంద్రుడు, సంయుక్త కమిషనరు లక్ష్మీనారాయణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



తాడేపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంపు కార్యా లయంలో 'ప్రజా దర్బార్' నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వినతిపత్రాలను మంత్రికి అందజేశారు. ప్రతి వినతిని మంత్రి శ్రద్ధగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోనులో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు నేరుగా చేరువయ్యేందుకు, వారి ఇబ్బందులను స్వయంగా తెలుసుకునేందుకు 'ప్రజాదర్బార్' వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.

# హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయం

- **హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం**
- **యువగళంలో ఇచ్చిన మాట మేరకు నిరుద్యోగ వేద విద్యార్థులకు రూ.3వేల భృతి**
- **సింహాచలం పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం**
- **టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య**



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల పరిరక్షణ, హిందూ ధార్మిక సంప్రదాయాల సంరక్షణ ఎంతో అభివృద్ధి చెందిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రం లోని దేవాలయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తోందన్నారు.

'దేవాలయాల్లో అన్య మతస్తులు ఉద్యోగులుగా ఉండకుండా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. అత్యధిక ఆలయాలు పర్యాటక, అటవీ ప్రాంతాల్లో ఉండటంతో వాటి అభివృద్ధికి దేవాదాయ, అటవీ, పర్యాటక శాఖల మంత్రులతో సంయుక్త కమిటీ ఏర్పాటుచేసింది. ప్రసాదం, అన్నదానం నాణ్యత, నిర్వహణలో ఎలాంటి లోపాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రథాల దహనం, ఆలయాల విధ్వంసం, దేవతా విగ్రహాల ధ్వంసం వంటి హిందూ వ్యతిరేక ఘటనలపై ఏరోజూ చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిందితులు తప్పించుకోకుండా శిక్షలు పడేలా విచారణ చర్యలు చేపట్టింది. పాలకవర్గ సభ్యుల్లో ఒక నాయీబ్రాహ్మణుడికి అవకాశం ఉండగా, కొత్తగా మరొక బ్రాహ్మణుడికి స్థానం కల్పించేలా చర్యలు తీసుకుంది. 1,110 ఆలయాలకు కొత్త పాలకవర్గాలను నియమించి ప్రతి పాలకవర్గంలో ఇద్దరు సభ్యులను అదనంగా చేర్చే ప్రణాళికలు రూపొందించింది. ఇలాంటి చర్యలు కూటమి ప్రభుత్వం ధర్మ పరిరక్షణ, ఆలయ రక్షణపై చూపుతున్న శ్రద్ధకు నిదర్శనం. హిందూ మత గౌరవాన్ని, హిందువుల మనోభావాలను మరింత పెంపొందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది' అని ఆనంద్ సూర్య వివరించారు.

**బ్రాహ్మణ కార్పొరేషన్ బలోపేతం**

'చంద్రబాబు స్థాపించిన బ్రాహ్మణ కార్పొరేషన్‌ను, బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోంది. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3వేల భృతి అందిస్తోంది. వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం అమ్మవారి ఆత్మార్పణ రోజున దేవాదాయ శాఖ అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ధూప, దీప, నైవేద్యాల కోసం వార్షిక ఆదాయం రూ.50వేలలోపు ఉన్న దేవాలయాలకు రూ.5-10వేలు, రూ.50వేలు పైబడిన దేవాల యాలకు రూ.10-15వేలు సాయం అందిస్తోంది. హిందూ దేవాలయాల ఆస్తులు, సత్రాల పరిరక్షణ కోసం హిందూ ధర్మ రక్షణ పరిరక్షణ సమితిని పునరుద్ధరించి ఉద్యమ స్ఫూర్తితో నిర్విరామంగా ముందుకు తీసుకెళ్తోంది. వైదిక ఆగమ శాస్త్రాలకు సంబంధించి ఆలయాల్లో పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. తిరుపతి వెయ్యికాళ్ల మండపం పునరుద్ధరణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వంలో పూజారులపై జరిగిన దాడులపై ప్రత్యేక విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. పురోహితులు, వంట బ్రాహ్మణుల వృత్తిని గుర్తించేలా కార్మిక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా కామన్ గుడ్ ఫండ్ నుంచి ప్రతిపాదించిన పనులను వేగవంతం చేసి పూర్తి చేస్తోంది. 87 వేల ఎకరాల దేవాలయ భూముల ఆక్రమణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటోంది' అన్నారు.

**సింహాచలం సమస్యకు శాశ్వత పరిష్కారం**

'సింహాచలం పంచగ్రామాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. గోదావరి-కృష్ణా నదీతీరాల్లో హారతుల నిర్వహణను పునరుద్ధరించి కనులవిందుగా అమలు చేస్తోంది. ప్రతి దేవాలయంలో ఆన్‌లైన్ సేవలు అమలు చేయడమే కాక ప్రైవేట్ భాగస్వామ్యంతో భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తోంది. విరాళ దాతలను ప్రోత్సహిస్తూ కాటేజీలకు వారి పేర్లు పెట్టే విధానాన్ని అమలు చేస్తోంది. గతంలో ఆలయ ధ్వంసాలు, రథాల దహనం జరిగినప్పుడు జగన్మోహన్ రెడ్డి "ఎవడో పిచ్చివాడు చేశాడు" అని చెప్పాడని... ఆ పిచ్చివాడు ఎవరో లోతుగా విచారిస్తున్నాం' అని ఆనంద్ సూర్య చెప్పారు.



# గవర్నర్‌కు ఆహ్వానం

అమరావతి (చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణకు హాజరుకావాల్సిందిగా గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను కమిటీ కోరింది. శుక్రవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ ట్రస్టీ, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఫౌండర్ ట్రస్టీ వనమా నవీన్‌కుమార్, దేసు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# 'అన్నదాత సుఖీభవ'తో రైతులకు భరోసా

- **ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట**
- **రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




*అమరావతి (చైతన్యరథం): దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు "అన్నదాత సుఖీభవ" పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు రూ. 6,309 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఇప్పుడు మూడో విడత నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతు ఖాతాలో రూ. 6వేలు జమ చేస్తున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఏడాదికి రూ. 6వేలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ" కింద రూ. 14వేలు అందిస్తోందన్నారు. దీంతో ప్రతి రైతుకు ఏడాదికి మొత్తం రూ. 20వేలు ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ సాయం మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.*

# అన్ని బీసీ కులాలకు అసెంబ్లీ ప్రాతినిధ్యం..

# అదే సీఎం చంద్రబాబు లక్ష్యం

- తొలి తెలుగు కవయిత్రి మొల్ల ఎందరికో ఆదర్శం
- శాలివాహనుల సమస్యల పరిష్కారానికి కృషి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- మొల్ల స్ఫూర్తి ప్రదాత: మంత్రి కొల్లు రవీంద్ర
- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యుత్సవం



విజయవాడ (చైతన్యరథం): అన్నీ బీసీ కులాలకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. తెలుగు సాహిత్యంలో మొల్లమాంబ రచనలకు ప్రత్యేకమైన స్థానం ఉందని, ఆమె తెలుగు కవయిత్రి కావడం తెలుగు జాతి అదృష్టమన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శుక్రవారం జరిగిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యుత్సవంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మంత్రి సవిత ప్రసంగించారు. 'తెలుగు జాతి గర్వించదగ్గ రచయిత్రి మొల్లమాంబ. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలోకి తొలిసారి రచించిన ఘనత ఆమెదే. మొల్ల తన రచనల్లో నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చారు. నేటి తరం మహిళలకు, కవయిత్రిలకు మొల్ల ఆదర్శనీయం. ఆమె రచనలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని సవిత అన్నారు.

**బీసీలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం**

బీసీలకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. శాలివాహన ఫెడరేషన్ ఏర్పాటుచేసిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేనన్నారు. ఆదరణ -1, ఆదరణ-2 పథకాలను అమలు చేసి కుమ్మరులకు పని ముట్లను సీఎం చంద్రబాబు అందజేశారన్నారు. త్వరలో రూ.వెయ్యి కోట్లతో అమలు చేయనున్న ఆదరణ 3.0లో విద్యుత్‌తో నడిచే ఆధునిక పనిముట్లు అందజేస్తామన్నారు. బీసీల్లో ఉన్న కులాలన్నింటికీ అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ రాబోతోందని, బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మరోసారి ఉచితంగా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీకి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ తెలిపిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

**మొల్ల స్ఫూర్తి ప్రదాత : మంత్రి కొల్లు రవీంద్ర**

వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి రచించిన మొల్లమాంబ అందరికీ స్ఫూర్తి ప్రదాత అని మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. ఆయా కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆలోచన అన్నారు. కేవలం కార్పొరేషన్లకు పాలకమండళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి నిధులు సైతం కేటాయిస్తున్నారన్నారు. నూతన బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రూ.50వేల కోట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను బీసీ సామాజికవర్గీయులు వినియోగించుకుని అభివృద్ధి పథంలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత తుమ్మలపల్లి కళా క్షేత్రం ఆవరణలో మొల్ల విగ్రహానికి మంత్రులు సవిత, రవీంద్ర పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతిప్రజల్వన చేసి మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యుత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులను కుమ్మరి/శాలివాహన వర్గీయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి/శాలివాహన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, పాలకమండలి డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, కుమ్మరి/శాలివాహన సామాజికవర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంతోషంతోనే రాష్ట్రం సుభిక్షం

- ఉగాది కానుకగా రైతులకు 'అన్నదాత సుఖీభవ 3.0'
- కూటమి హామీ అమలు... రైతు ఖాతాలో రూ.6 వేలు
- రైతన్న శ్రేయస్సుకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం



అమరావతి/ సూరంపల్లి (చైతన్య రథం): రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మరికొద్ది రోజుల్లో ఉగాది సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి అన్నదాత సుఖీభవ 3.0 ద్వారా ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వం రైతులపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షలమంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.6,000 చొప్పున జమ చేసామన్నారు. ఈ విడత కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.2,676 కోట్లు ఖర్చు పెట్టాయన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే 2025 ఆగస్టు 2న మొదటి విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,174 కోట్లు, నవంబర్ 19న రెండో విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,135 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఇచ్చిన రూ.6 వేలతో కలిపి రైతులకు ఏడాదికి హామీ ఇచ్చిన రూ.20 వేల సాయం పూర్తైందన్నారు. ఈ పథకం రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు బలంగా నిలుస్తూ రైతుల జీవితంలో నమ్మకాన్ని పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతు న్నారని మంత్రి వెల్లడించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ఎరువుల కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. సబ్సిడీలపై వ్యవసాయ పరికరాలు అందిస్తూ వ్యవసాయంలో సాంకేతికతను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని మంత్రి తెలిపారు. పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రానికి అంకితం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీలుగా సుమారు రూ.310 కోట్లు చెల్లించామని, ఉల్లి, కోకో వంటి పంటలకు ధరల స్థిరీకరణ నిధి కింద రూ.588 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి చెప్పారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.53,752.12 కోట్లు కేటాయించి రైతు ప్రాధాన్య ప్రభుత్వంగా నిలిచామని మంత్రి తెలిపారు. సాంకేతిక కారణాల వలన ఇబ్బంది పడిన హెక్టార్ సాగు రైతులను కూడా అన్నదాత సుఖీభవ పరిధిలోకి తీసుకొచ్చామని అన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఇది రైతుకు కూటమి ఉగాది కానుక

**- అన్నదాత సుఖీభవలో మంత్రి నిమ్మల వ్యాఖ్య**



పాలకొల్లు (చైతన్య రథం): రాష్ట్ర రైతుకు కూటమి ప్రభుత్వం ఇస్తోన్న ఉగాది కానుక 'అన్నదాత సుఖీభవ' నిధుల జమ అని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. పాలకొల్లు నియోజకవర్గంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ పథకం కింద 3వ విడత ఆర్థిక సాయం రైతులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ఉగాది పండుగకు రైతులకు కానుకగా అన్నదాత సుఖీభవ నిధులు అందిస్తున్నాం. జగన్ పాలనలో ధాన్యాన్ని నచ్చిన మిల్లుకు స్వేచ్ఛగా అమ్ముకునే పరిస్థితి లేదు. జగన్ రైతులకు చెల్లించకుండా ఎగ్గొట్టిన రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు కూటమి ప్రభుత్వమే చెల్లించింది. నాడు రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే ధాన్యం మిల్లుల దగ్గర రోజులు తరబడి పడిగాపులు పడాల్సి వచ్చేది. ఇప్పుడు ధాన్యం అమ్మే రైతుల కోసం ప్రత్యేకంగా ఏఐ టెక్నాలజీతో టోల్ ఫ్రీ నెంబర్‌పెట్టి అండగా ఉంటున్నాం. సర్వేరాళ్ల మీద, పట్టాదారు పుస్తకాల మీద జగన్ ఫోటో వేసుకుని వందల కోట్లు దుర్వినియోగం చేసిన విషయాన్ని మర్చిపోకూడదు. గత ప్రభుత్వంలో షట్టర్ల మరమ్మతుల మాట అటుంచి.. కనీసం గ్రీజు పెట్టి మెయింటెనెన్సును కూడా చేపట్టలేదని మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతు శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నిమ్మల పునరద్ఘాటించారు.

# నేడు బీసీ రక్షణ చట్టంపై కీలక భేటీ

**బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి**



అమరావతి (చైతన్య రథం): వెనుకబడిన తరగతులు గౌరవ ప్రదమైన జీవనం సాగించడంలో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై నేడు (శనివారం) జరగనున్న కీలక సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. సమావేశంలో బీసీ మంత్రులతోపాటు రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, హోంమంత్రి అనిత పాల్గొంటారన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల్లో హామీలో భాగంగా వెనుకబడిన తరగతులకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమ ని అన్నారు. దీనిలో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పన నపై ఇప్పటికే బీసీ మంత్రులు రెండు పర్యాయాలు భేటీ అయ్యామన్నారు. మూడోసారి విజయవాడ నగరం తాడిగడ పలోని బీసీ వెల్ఫేర్ డైరెక్టరేట్‌లో శనివారం కీలక సమావే శం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తనతో పాటు మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థ సారథి, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ పాల్గొంటున్నారన్నారు. బీసీ మంత్రులతో పాటు రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, హోం మంత్రి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్ తో పాటు న్యాయ శాఖ కార్యదర్శి, బీసీ వెల్ఫేర్ కార్యదర్శి కూడా ఈ సమావేశానికి హాజరుకానున్నట్లు తెలిపారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# ఎక్సైజ్ శాఖను యువ రక్తంతో నింపాం

- **ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం**
- **కొత్తగా విధుల్లో చేరినవారు అంకితభావంతో పని చేయాలి**
- **ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

మంగళగిరి (చైతన్యరథం): అబ్కారీ శాఖను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కొత్తగా ఎంపికైన 150 మంది ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర నియామక పత్రాలను అందజేశారు. ఎన్ఎస్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఉద్యోగార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపికైన 150 మందిలో 38 మంది మహిళలు ఉండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు అంకితభావంతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖను యువ రక్తంతో నింపామని, ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా



16,347 పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాబోయే కాలంలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. 1856లో ఏర్పడిన ఈ శాఖ రాష్ట్ర ఆదాయం, ప్రజల ఆరోగ్య రక్షణలో అత్యంత కీలకమైనదని మంత్రి వివరించారు. ఎక్సైజ్ విధానాలు, చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని నూతన అధికారులకు సూచించారు.

'ఎక్సైజ్‌లో గత ఐదేళ్లలో సుమారు రూ.3,500 కోట్ల మేర అవినీతి జరిగింది. ఈ శాఖను అస్తవ్యస్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ మద్యం నిర్మూలన కోసం 'నవోద యం'ను తిరిగి ప్రారంభిస్తున్నామని, అన్ని జిల్లాల్లో దీనిని నూరు శాతం అమలు చేస్తామ'ని ప్రకటించారు.

ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని మంత్రి రవీంద్ర సూచించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ ... 'మీపై డిపార్ట్మెంట్‌కు ఎంతో నమ్మకం ఉంది. ట్రైనింగ్‌లో చట్టాల గురించి సమగ్రంగా తెలుసుకోవాలి. సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి. కష్టపడి పనిచేసి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలి' అని పిలుపునిచ్చారు.

ఎక్సైజ్ శాఖ కమిషనరు చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ... 'ఒకవైపు ప్రజలకు సురక్షితమైన మద్యాన్ని అందిస్తూ.. ఇంకోవైపు అక్రమ మద్యాన్ని అరికట్టాల్సిన ఆవశ్యకత కొత్తగా విధుల్లోకి వస్తున్న మీపై ఉంద'న్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనరు అనసూయాదేవి, ఉప కమిషనర్లు, సహాయ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.



## స్టీల్‌బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన నారాయణ

తాడేపల్లి (చైతన్య రథం): ఉండవల్లివద్ద బకింగ్ హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. "సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి రహదారికి అనుసంధానించే పనుల్లో మరో 4.5 ఎకరాలు భూ సమస్య ఉంది. భూసేకరణ చేసేందుకు అవకాశమున్నా.. మరో నెల రోజులు సమయం ఇస్తున్నాం. ఏప్రిల్ 9నాటికి భూసమీకరణకు రైతులు ముందుకు రాకుంటే.. భూసేకరణ చేపడతాం. భూసమీకరణకు రైతులు సహకరించాలి. బకింగ్ హాం కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టు సంస్థలు చెబుతున్నాయి. బకింగ్ హాం కెనాల్‌కంటే ముందు మరో 2 స్టీల్ బ్రిడ్జిలు గుంటూరు ఛానల్, కొండవీటి వాగులపై రానున్నాయి. ఇవి కూడా పూర్తయితే సీడ్ యాక్సెస్ రహదారి పూర్తయినట్లే" అని మంత్రి తెలిపారు.

# సుఖీభవ పథకం.. అన్నదాతకు వరం

- **రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**
- **సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాము**
- **నిధుల విడుదల కార్యక్రమంలో మంత్రి కొలుసు**



ఏలూరు/ ముసునూరు (చైతన్య రథం) ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో శుక్రవారం "అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్" మూడవ విడత కార్యక్రమంలో గృహనిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొన్నారు. మంత్రితోపాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని 35,529 మంది రైతులకు రూ 19.77 కోట్లు, ముసునూరు మండలం 8,205 మంది రైతులకు రూ 4.64 కోట్లు నమూనా చెక్కులను మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు వెట్రిసెల్వి సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటే.. రాష్ట్రం ఆనందంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం రైతుకి అన్నివిధాలుగా వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తంగా రూ.20 వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరపున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతులు మీద, వ్యవసాయం మీద ఎంతో శ్రద్ధ ఉందని, దీని దృష్టిలో పెట్టుకుని చింతలపూడి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, దీనివల్ల ఈ ప్రాంత సుమారు 2 లక్షలు ఎకరాలకు సాగునీరు, 10నుండి 15 వేలుమంది రైతులకు మేలు జరుగుతుందని, ఈ ప్రాంత భూములకు మంచి విలువ పెరుగుతాయని ఆలోచనతో ఆరోజు ఒక మంచి కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. గత ప్రభుత్వం చింతలపూడి ప్రాజెక్టు పనులు గాలికి వదిలేసారని, రూ.4 వేల కోట్లు బూడిదలో పోసిన పన్నీరు చేశారని దుయ్యబట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చంద్రబాబుకి పేరు వస్తుందని గత పాలకులు విషపు ఆలోచనలుతో ప్రాజెక్టు పనులు పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే చింతలపూడి ప్రాజెక్టుకున్న కేసులు సుప్రీంకోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు తేగలిగామన్నారు. త్వరలో చింతలపూడి ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు చిరకాల కోరికను నెరవేరస్తామన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష, ఉద్యానవన శాఖ అధికారి షాజా నాయక్, ఎంఐపి పీడీ రామ్మోహన్, ఎంపిపి కె భవాని, సర్పంచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు. ఉద్యానవన రైతులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పార్థసారధి పరిశీలించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పంపిణీ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజలు వీక్షించారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీకి టాప్ ర్యాంకులే లక్ష్యం

- **ఇందుకు 54 మంది ప్రత్యేక నిపుణుల నియామకం**
- **ఫీల్డ్‌కు వెళ్తేనే వాస్తవాలు తెలుస్తాయి**
- **స్వర్ణాంధ్ర లక్ష్యంగా స్వచ్ఛ భారత్ మిషన్**
- **పారిశుధ్యంపై కూటమి సర్కారు ప్రత్యేక దృష్టి**
- **స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**

అమరావతి (చైతన్యరథం): 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' లక్ష్య సాధనలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల (ఖూదీ) పరిధిలో ప్రత్యేకంగా 54 మంది నిపుణులను నియమించినట్టు ఆయన వెల్లడించారు. శుక్రవారం అమరావతిలో జరిగిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ వర్క్‌షాప్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



'అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడే వాస్తవాలు తెలుస్తాయి. నగరాలు, పట్టణాల్లో పారిశుధ్యం, పచ్చదనం మెరుగుపరిచేందుకు సిబ్బందికి, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతను AIILSG, WASH-SAHAS వంటి సంస్థలకు అప్పగించాము. ఎంపిక చేసిన 54 యూఎల్బీల్లో నిపుణులు ఉండి డేటా రూపకల్పనలో సిబ్బందికి సహకరిస్తారు. వీరికి దిశానిర్దేశం చేసేందుకు KPMG, GeoStart వంటి అంతర్జాతీయ ఏజెన్సీలను నియమించాము' అని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

నెగటివ్ మార్కులకు చెక్: గతంలో తక్కువ ర్యాంకులు రావడానికి కారణాలను విశ్లేషించి డేటా అప్‌లోడ్ చేయడంలో జరిగే పొరపాట్లను సరిదిద్దాలని సూచించారు. తప్పుడు సమాచారం వల్ల పెనాల్టీ పాయింట్లు పడకుండా కచ్చితమైన డేటా నమోదు చేయాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి విజన్: దేశంలో ఏ ముఖ్యమంత్రీ ఇవ్వని ప్రాధాన్యతను చంద్రబాబునాయుడు స్వచ్ఛతకు ఇస్తున్నారని, నెలలో ఒక రోజంతా దీని కోసమే కేటాయిస్తున్నారని గుర్తు చేశారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్లు: రాబోయే రెండు, మూడు రోజుల్లోనే RRR (Reduce, Reuse, Recycle) సెంటర్లు ఏర్పాటు చేయాలని, వ్యర్థాల నుంచి సంపద సృష్టిపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

'గత ఏడాది జాతీయ స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించిన పట్టణాల విధానాలను అధ్యయనం చేయండి. పబ్లిక్ టాయిలెట్లు, పాఠశాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకోండి. ప్రతి వారం పనితీరును సమీక్షించుకోండి. సెల్ఫ్ అసెస్‌మెంట్ టెస్టులు నిర్వహించి స్కోరును కార్పొరేషన్ కార్యాలయానికి పంపండి' అని పట్టాభిరామ్ ఆదేశించారు. వర్క్ షాప్‌లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శుద్ధమయిన నీటికి
# స్వచ్ఛమైన సంకల్పం!




- కల ప్రజలది.. సాకారం కింజరాపు అచ్చెన్నది
- రూ.1202 కోట్ల నిధుల విడుదలతో నెరవేరిన హామీ
- టెక్కలి, నర్సన్నపేట దాహార్తి తీరనున్న వైనం
- జల్ జీవన్ మిషన్ తాగునీటితో కష్టాలకు చెక్
- సీఎం చంద్రబాబుకు మంత్రి అచ్చెన్న కృతజ్ఞతలు

నిమ్మాడ (చైతన్య రథం): వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పంలో భాగంగా టెక్కలి, నర్సన్నపేట నియోజకవర్గాల ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్‌జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం ఈ ప్రాంత వాసులకు శుభవార్త. 1202 కోట్లతో రెండు నియోజకవర్గాలకూ శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో ఎన్నికల నాడు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. మొత్తం 497 గ్రామాలకు సంబంధించి గొట్టా బ్యారేజ్‌నుంచి తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

టెక్కలి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రోజుకు 42 మిలియన్ లీటర్లు అందించడమే లక్ష్యంగా జల్ జీవన్ మిషన్ పనిచేయనుంది. ఈ పథకంలో భాగంగా 12 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా సమస్య పరిష్కారం కానుంది. దీంతో నియోజకవర్గ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన సంబంధిత జల్ జీవన్ మిషన్ పనులు.. ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు సుదీర్ఘ కాలంగా చేసిన కృషి ఫలితంగా ఊపందుకోనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించడం ముఖ్యంగా వేసవి వేళలలో ప్రజల దాహార్తి తీర్చడమే ప్రథమావధిగా తాను పనిచేస్తున్నానని మంత్రి అచ్చెన్న చెబుతున్నారు. ఈ విషయమై ఇంజినీరింగు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో నిరంతరం చర్చించారు మంత్రి అచ్చెన్నాయుడు. ప్రాజెక్టు కొలిక్కి తెచ్చేందుకు క్షేత్రస్థాయిలో అవరోధాల తొలగింపునకు మంత్రి అచ్చెన్న కృషి సాగించారు. మంత్రి తీసుకున్న చొరవ కారణంగానే కేంద్రంనుంచి నిధులు రావడం.. క్యాబినెట్‌లో ఆమోదం రావడం చకచకా జరిగిపోవడంతో పనులు ప్రారంభం కావడమే తరువాయి. అందుకు తగ్గ ప్రణాళికలు సైతం మంత్రి అచ్చెన్న సిద్ధం చేశారు. సత్వరం పనులు ప్రారంభించి తక్కువ సమయంలో పనులు పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని మంత్రి అచ్చెన్న ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వేసవి రాకమునుపే జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించి, సత్వరమే పూర్తిచేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నది మంత్రి అచ్చెన్న యోచన. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబును ఒప్పించి గ్రామాలకు ఎటువంటి తాగునీటి సమస్యా లేకుండా జల్ జీవన్ మిషన్ (కేంద్ర ప్రాయోజిత పథకం) ద్వారా నిధులు తీసుకొచ్చి ఎక్కడా ఎటువంటి జాప్యం తలెత్తకుండా పనులు చేయించాలని మంత్రి అచ్చెన్న భావిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా శుద్ధజలాలు అందించే ప్రక్రియలో భాగంగా.. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఎన్నికలవేళ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామానికీ శుద్ధజలం అందించాలన్న సంకల్పంతో.. మొత్తం 1202 కోట్ల రూపాయల నిధులతో అటు నర్సన్నపేటకూ, ఇటు టెక్కలికీ నిధులు అందిస్తూ ఏకకాలంలో రెండు నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి అచ్చెన్న తీసుకున్న చొరవ సత్ఫలితాలు ఇచ్చింది. సంకల్పంతో పనిచేసి ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని మంత్రి అచ్చెన్న మరోసారి నిరూపించారని నియోజకవర్గం ప్రజలూ, స్థానిక కూటమి నాయకులూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులకు కూటమి అండ

**- మంత్రి డిఎస్‌బీవీ స్వామి**



మద్దిపాడు (చైతన్య రథం): ఇచ్చిన మాట ప్రకారం 'అన్నదాత సుఖీభవ' పథకంతో కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తోందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి పేర్కొన్నారు. మద్దిపాడులో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమంలో మంత్రి డిఎస్‌బీవీ స్వామి పాల్గొన్నారు. మంత్రివెంట ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, కలెక్టర్ పి రాజాబాబు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. "ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవతో రైతులకు అండగా ఉంటున్నాం. రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. సీఎం చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. విత్తనంనుంచి విక్రయం వరకు ప్రతి దశలో రైతులకు అండగా ఉంటున్న ప్రభుత్వం ఒక్క కూటమి మాత్రమే. గత వైసీపీ ప్రభత్వ హయాంలో రైతుల్ని పట్టించుకున్న పాపాన పోలేదు. రైతు పక్షపాతి అయిన చంద్రబాబు నాయుడు.. రైతు శ్రేయస్సు కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నారని మంత్రి స్వామి స్పష్టం చేశారు.

## పలాసలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

**- వైద్యు బృందానికి మంత్రి సత్యకుమార్ అభినందనలు**

పలాస (చైతన్య రథం): శ్రీకాకుళం జిల్లా పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శుక్రవారం జరిగిన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం కావడంపట్ల.. వైద్య బృందానికి మంత్రి సత్యకుమార్ అభినందనలు తెలిపారు. ఆపరేషన్‌ను విజయవంతం చేశామని, తండ్రీ కొడుకులిద్దరూ కోలుకుంటున్నారని వైద్యుల బృందానికి నేతృత్వం వహించిన సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజ్ తొలుత మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దేశంలోనే తొలిసారిగా గ్రామీణ నేపథ్యంలో అదీ గిరిజన నివాస ప్రాంతంలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగిందని రవిరాజ్ వెల్లడించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని, ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైద్యుల బృందంలో డాక్టర్ శరత్ జ్యోత్స్న, డాక్టర్ రాకేష్, శ్రీకాకుళం జెమ్స్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జన్ డాక్టర్ ఉమామహేశ్వరరావులు ఉన్నారు.

### ప్రభుత్వ పథకాల ప్రచారానికి
## డిజిటల్ మీడియా అవసరం

- పాలసీ తెస్తే.... రాష్ట్రం కోసం పనిచేస్తాం
- ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా గుర్తింపునివ్వండి
- మంత్రి పార్థసారథికి ఐఏఎంఏఐ విజ్ఞప్తి
- సీఎంతో చర్చిస్తానని హామీనిచ్చిన మంత్రి కొలుసు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ప్రాముఖ్యత మరియు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం చాలా ఉందని, ఆ పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఏఎంఏఐ) ప్రతినిధులు సమాచార మంత్రి కొలసు పార్థసారథికి వివరించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రిని ఐఏఎంఏఐ ప్రతినిధులు కలిసి డిజిటల్ ప్రచార విప్లవానికి సంబంధించిన వివరాలను వివరించారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఉత్తరాఖండ్‌వంటి రాష్ట్రాలు డిజిటల్ మీడియా పాలసీలు తెచ్చి....ఆ ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాలను మారుమూల గ్రామాల వరకూ డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా తీసుకెళ్లి, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విషయాలను వివరించారు. మొబైల్ ద్వారా డిజిటల్ ప్రచారానికి ప్రాధాన్యత పెరిగిన ఈ రోజుల్లో వెబ్‌సైట్లు, ప్రత్యేక యాప్‌లు, ఇతర మార్గాలద్వారా అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం కల్పించేందుకు ఏకైక మార్గం డిజిటల్ మీడియా అని ఐఏఎంఏఐ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఏపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్లులా భావిస్తున్న తరుణంలో ప్రభుత్వ ఆలోచనా విధానాలను ఎప్పటికప్పుడు డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత చాలా ఉందని, దానికి మేం సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. డిజిటల్ పాలసీకి సంబంధించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే.... ప్రభుత్వాల కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆసక్తి వ్యక్తపరిచారు. ఈ విషయాలన్నింటినీ క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్న మంత్రి పార్థసారథి..... డిజిటల్ మీడియా పాలసీని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. త్వరలోనే ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వచ్చేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐఏఎంఏఐ ప్రతినిధులు మంత్రి పార్థసారథికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ముఖేష్ సింగ్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్), కెఎల్ఎన్ రఘు (వే టూ న్యూస్), సుమిత్ సేథి (టైమ్స్ ఇంటర్నెట్), అశ్వని సైని (ఇన్ షార్ట్స్), నరేష్ గౌలికర్ (నెట్ వర్క్ 18), శుభజిత్ దాస్ గుప్త, నాదిర్ కాంత్‌వాలా (ఐఏఎంఏఐ) ప్రతినిధులున్నారు.

## ఆర్నెల్లలో రోడ్డు నిర్మిస్తాం

**- తుళ్ళూరు టు తాడికొండ రోడ్డు పరిశీలించిన నారాయణ**



అమరావతి (చైతన్య రథం): రాజధాని నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నందున భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్డు దెబ్బతిన్న మాట వాస్తవేనని, దెబ్బతిన్న రోడ్డును యుద్ధప్రాతిపదికన నిర్మిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. రోడ్డు బాగా దెబ్బ తినడంతో గుంటూరు నుంచి రాజధానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నట్టు వాహనదారులు ఫిర్యాదు చేయడంతో –మంత్రి నారాయణ రోడ్డును ఆర్ అండ్ బి అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రాజధానిలో రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, విజయవాడ, గుంటూరునుంచి అమరావతికి చేరుకునేందుకు కనెక్టివిటీ పెంచుతున్నామని వివరించారు. తాడికొండనుంచి రాయపూడి వరకూ ఉన్న రోడ్డు అధ్వానంగా ఉందంటూనే, రాజధానిలో జోరుగా పనులు సాగుతుండటంతో భారీ వాహనాలవల్ల రోడ్డు దెబ్బ తింటుందన్నారు. రోడ్డు నిర్మాణానికి ఆర్ అండ్ బీ శాఖ ఇప్పటికే టెండర్లు పూర్తి చేసిందని, వచ్చే 6 నెలల్లోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించండి

**● పశ్చిమాసియాలో నివసిస్తున్న తెలుగువారికి తరలించండి**

**● పలువురు కేంద్ర మంత్రులకు ఎంపీ కలిశెట్టి వినతి**



విజయనగరం /న్యూఢిల్లీ: (చైతన్యరథం): నూతనంగా ఏర్పాటు కాబోతున్న భోగాపురం ఏయిర్‌పోర్టులో ఉత్తరాంధ్ర యువతకు సిల్క్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇచ్చి పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడును కోరారు. శు క్రవారం కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కలిశెట్టి... ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఉత్తరాంధ్రలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు ఏర్పాటు తదితర అంశాలపై కేంద్రమంత్రికి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వివరించారు. అనంతరం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్‌ని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల విజయనగరం పార్లమెంట్ పరిధిలో భోగాపురం, పూసపేటరేగ మండలాలకు చెందిన 9 మంది మత్స్యకారులు బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి చిక్కుకోగా... వారి విడుదల చేయించి స్వదేశానికి సురక్షితంగా తరలించడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తరలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రవాసాంధ్రులను రక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి ప్రత్యేకంగా అభినందించారు.

# కూటమి హయంలో అభివృద్ధికి పెద్దపీట

**● వి.ఎం.ఆర్.డి.ఎ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్న ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్**

**● మాడుగుల నియోజకవర్గంలో అభివృద్ధి పనునలకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణతో కలిసి శ్రీకారం**



మాడుగుల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. మాడుగుల నియోజకవర్గం పరిధిలోని దేవరాపల్లి, కె.కోటపాడు మండలాల్లో రూ.1.75 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.వి ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు వి.ఎం.ఆర్.డి.ఎ పరిధిలో అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మాడుగుల నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సూచనలతో నియోజకవర్గం పరిధిలో వి.ఎం.ఆర్.డి.ఎ తరుపున సుమారు రూ.1.76 కోట్లను కేటాయించామని, అలానే ఇతర ప్రాంతాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. దేవరాపల్లిలో సుమారు రూ.76 లక్షలతో 2 ఎకరాల విస్తీర్ణంలో అందరికి ప్రయోజనకరంగా ఉండేలా పార్క్‌ను అభివృద్ధి చేశామన్నారు. పిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అందుకే ఇక్కడ జాగింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలానే కె.కోటపాడులో సామాజిక అవసరాల నిమిత్తం సుమారు కోటి రూపాయల వ్యయంతో కళ్యాణ మండలం అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ...** గ్రామీణ నియోజకవర్గమైన మాడుగులకు VMRDA నుంచి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం మంచి శు భపరిణామమని పేర్కొన్నారు. ఇందుకు VMRDA ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్‌కి, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌కు నియోజకవర్గం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేసేందుకే ప్రజాదర్బార్

**● ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ**



విజయనగరం (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు స్వీకరించారు. తన దృష్టికి వచ్చిన పలు వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే అదితి... సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు. వైసీపీ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం చక్కదిద్ది అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. ప్రజదర్బార్ కార్యక్రమంలో ఎక్కువ భాగం రెవెన్యూ, కొత్త పెన్షన్ల కేటాయింపు, టిడ్కో ఇళ్ల కేటాయింపులపై అధికంగా అర్జీలు ఇచ్చారని వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట (చైతన్యరథం): ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేయడం జరుగుతూనే ఉంటుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. శుక్రవారం పోలాకి మండలం, మబగాం ఎమ్మెల్యే స్వగృహంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. సాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఈ ఏడాది ఖరీఫ్‌కు సమస్యలు లేకుండా చూడాలంటూ రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దీనిపై ఇప్పటికే దృష్టి సారించామని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**●అల్లూరి జిల్లాలో 1,03,864 మంది రైతులకు రూ.62.32 కోట్లు పంపిణీ**

**●జగన్ పాలనలో రైతులు మోసపోయారు : కిడారి శ్రావణ్ కుమార్**



పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని కాఫీ హౌస్‌లో నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత వైసీపీ పాలనలో రైతులు అనేక విధాలుగా మోసపోయారని విమర్శించారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద మూడో విడతలో ఒక్కో రైతుకు రూ.6,000 చొప్పున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 11 మండలాలకు చెందిన 1,03,864 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.62.32 కోట్ల రూపాయలు జమ అయినట్లు ఆయన తెలిపారు. రైతులకు సాగు పెట్టుబడికి ఈ సాయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని, అందుకే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని పేర్కొన్నారు.

# శుద్ధమైన నీటికి స్వచ్ఛమైన సంకల్పం

**●టెక్కలి, నర్సన్నపేటల దాహార్తి తీరుస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు... ఎన్నికల హామీకి తుదిరూపు**

నిమ్మాడ (చైతన్యరథం): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంకల్పంలో భాగంగా టెక్కలి, నర్సన్నపేట నియోజకవర్గాల ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్ జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం నిజంగానే ఈ ప్రాంత వాసులకు శు భవార్త. 1202 కోట్ల రూపాయలతో రెండు నియోజకవర్గాలకూ శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో ఎన్నికల నాడు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. మొత్తం 497 గ్రామాలకు సంబంధించి గొట్టా బ్యారేజ్ నుంచి తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

టెక్కలి నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రోజుకు 42 మిలియన్ లీటర్లు అందించడమే లక్ష్యంగా సంబంధిత జల్ జీవన్ మిషన్ అన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంలో భాగంగా పనిచేయనుంది. ఈ పథకంలో భాగంగా 12 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా సమస్య పరిష్కారం కానుంది. దీంతో నియోజకవర్గ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన సంబంధిత జల్ జీవన్ మిషన్ పనులు.. ఇప్పుడు మంత్రి అచ్చెన్నాయుడు సుదీర్ఘ కాలంగా చేసిన కృషి ఫలితంగా ఊపందుకోనున్నాయి. ఈ..నేపథ్యంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించడం ముఖ్యంగా వేసవి వేళలలో ప్రజల దాహార్తి తీర్చడమే ప్రథమావధిగా తాను పనిచేస్తున్నానని మంత్రి అచ్చెన్న చెబుతున్నారు.

ఈ విషయమై ఇంజినీరింగు అధికారులతో మరియు క్షేత్రస్థాయి సిబ్బందితో నిరంతరం చర్చించారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ప్రాజెక్టు కొలిక్కి తెచ్చేందుకు క్షేత్ర స్థాయిలో అవరోధాల తొలగింపునకు మంత్రి అచ్చెన్న కృషి సాగించారు. మంత్రి తీసుకున్న చొరవ కారణంగానే కేంద్రం నుంచి నిధులు రావడం అందుకు రాష్ట్ర క్యాబినెట్‌లో ఆమోదం రావడం చకచకా జరిగిపోవడంతో ఇప్పుడిక పనులు ప్రారంభం కావడమే తరువాయి. అందుకు తగ్గ ప్రణాళికలు సైతం మంత్రి అచ్చెన్న సిద్ధం చేశారు. సత్వరం పనులు ప్రారంభించి తక్కువ సమయంలో పనులు పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని మంత్రి అచ్చెన్న ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేసవి రాకమునుపే జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించి, సత్వరమే వాటిని పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నది మంత్రి అచ్చెన్న యోచన. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఒప్పించి గ్రామాలకు ఎటువంటి తాగునీటి సమస్యా లేకుండా

జల్ జీవన్ మిషన్ (కేంద్ర ప్రాయోజిత పథకం) ద్వారా నిధులు తీసుకుని వచ్చి ఎక్కడా ఎటువంటి జాప్యం తలెత్తకుండా పనులు చేయించాలని మంత్రి అచ్చెన్న భావిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా శుద్ధ జలాలు అందించే ప్రక్రియలో భాగంగా.. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ఎన్నికల వేళ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామానికీ శుద్ధ జలం అందించాలన్న సంకల్పంతో.. మొత్తం 1202 కోట్ల రూపాయల నిధులతో అటు నర్సన్నపేటకూ, ఇటు టెక్కలికీ నిధులు అందిస్తూ ఏక కాలంలో రెండు నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి అచ్చెన్న తీసుకున్న చొరవ సత్ఫలితాలు ఇచ్చింది. దీంతో కేవలం మాటలు చెప్పి కాలక్షేపం చేయడం అన్నది తన పని కాదని, సంకల్పంతో పనిచేసి ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని మంత్రి అచ్చెన్న మరోసారి నిరూపించారని నియోజకవర్గం ప్రజలూ, స్థానిక కూటమి నాయకులూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# రైతు సంక్షేమమే దేశ సంక్షేమం : ఎమ్మెల్యే తోయక

**•కురుపాంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మూడో విడత నిధుల విడుదల**



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శు క్రవారం నాడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం మూడవ విడత నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతు సంక్షేమమే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు ఆర్థికంగా బలమైన అండ అందిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 కలిపి మొత్తం రూ.20,000 మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. కురుపాం నియోజకవర్గ పరిధిలో మొత్తం 39,084 మంది రైతు సోదరులకు మూడో విడత కింద రూ.22,71,00,000 పంపిణీ చేయడం జరుగుతుందని, ఒక్కో రైతుకు రూ.6,000 చొప్పున ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు చరిత్రలో నిలవలేదని, గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తగిన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రెండు విడతల్లో వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఇప్పుడు మూడో విడత నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. వ్యవసాయ పరికరాలను రాయితీలపై అందించడం, ప్రాజెక్టుల నిర్వహణకు నిధులు కేటాయించడం, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# నూజెండ్లలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం నూజెండ్లలో నిర్వహించిన ‘అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్’ మూడో విడత కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని పథకం ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడి (రాజుణ) స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. వినుకొండ నియోజకవర్గం 45,898 మంది రైతులకు కాను 25,62,44000 కోట్లు రైతుల ఖాతాల్లోకి నేరుగా ప్రభుత్వం జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం చెక్కును చీఫ్ విప్ జీవీ రైతులకు అందజేశారు. తొలిత నూజెండ్ల గ్రామంలో నిమ్మ తోటను సందర్శించి, సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా మన ప్రభుత్వం : ఎమ్మెల్యే మద్దిపాటి



గోపాలపురం (చైతన్యరథం): అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామంలో “అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ (రైతన్న మీకోసం)” 2025-26 మూడవ విడత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి, ప్రభుత్వం రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలియజేశారు. రైతులకు సమయానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వ్యవసాయ పనులు మరింత సులభంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో రైతుల అభ్యున్నతి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, అన్నదాతలకు అండగా నిలుస్తూ రైతు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించి, అందుబాటులో ఉన్న పథకాలన్నింటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమన్న ఆయన... ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా బలపడేలా నిరంతరం కృషి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కొవ్వూరులో ఎమ్మెల్యే ముప్పిడి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



కొవ్వూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రతి శు క్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు వారి సమస్యలు తెలుపుతూ 18 అర్జీలు అందజేశారు, ఇందులో అధిక భాగం నూతన పింఛన్లు కావాలని దరఖాస్తులు వచ్చాయని, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రెవిన్యూ సంబంధించి వినతులు వచ్చాయన్నారు. అనంతరం స్థానిక టీడీపీ నాయకులతో ఆయన నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు తెలియజేయాలని, నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికలపై దృష్టి సారించి గ్రామాల్లో తెలుగుదేశం జెండాను ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనపిండి చక్రధరరావు, టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపని చిన్ని, చావా శ్రీను, ఎరుబండి వీర వెంకటరావు, పెనుమాక జయరాజు, వరిగేటి కాంతరాజు, కొక్కిరిపాటి వెంకటేష్, ముప్పవరం శర్మ, గారపాటి వెంకటకృష్ణ, కొప్పాక జవహర్, జొన్నా బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజాదర్బార్... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. కిర్లంపూడి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. పలు సమస్యలపై వినతులు అందగా అందులో పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన ప్రతీ వినతి పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా దర్బార్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది

**● రాజమహేంద్రవరం 2వ డివిజన్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజాదర్బార్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజలు విన్న వించిన అన్ని సమస్యలకు తాము పరిష్కారం చూపిస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 2వ డివిజన్లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వివిధ అర్జీలు స్వీకరించిన ఆయన సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ డివిజన్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన రూ.3 కోట్ల అభివృద్ధి పనుల్లో కొన్ని ప్రారంభోత్సవం చేసుకోగా కొన్ని పనులు జరుగుతున్నాయన్నారు. మరో రూ.2 కోట్ల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. పెన్షన్ కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని, గత వైసీపీ పాలనలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామన్నారు. గత పాలకులు తీసేసిన అందరికి కూడా అర్హత బట్టి పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు. రైస్ కార్డుల విషయంలో కూడా ప్రభుత్వం చురుకుగా ఉందని చెప్పారు. “మేము రైస్ కార్డులు ఇచ్చాము, గత పాలకులు ఒక్కటి కూడా ఇవ్వలేదు” అని ఆయన విమర్శించారు. త్వరలో ఇళ్ల పట్టాలు, ఇళ్లు అందిస్తామని ప్రకటించారు. ఈ నెల 17 నుంచి టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తాము నిర్వహించిన మీ భద్రత మా బాధ్యత మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలేది లేదని ఎమ్మెల్యే శ్రీనివాస్ హెచ్చరించారు. తప్పు చేస్తే సొంత పార్టీ సభ్యులను కూడా వదలమని హెచ్చరించారు. శానిటేషన్ సమస్య పరిష్కారం కోసం 60 మంది కొత్త సిబ్బందిని నియమిస్తున్నామని, అన్ని అర్జీలకు త్వరలో పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన బొడ్డు వెంకటరమణచౌదరి



రాజానగరం (చైతన్యరథం): బూరుగుపూడి గేట్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శు క్రవారం ర్వహించిన గ్రీవెన్స్ మరియు క్యాడర్ మీటింగ్‌లో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను ఆయన శ్రద్ధగా విన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి ప్రజలతో మరింత దగ్గరగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే రాజానగరం నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**◆ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ప్రజల సమస్యలు, వారి అర్జీల స్వీకరణ, సత్వర పరిష్కారం ఇవన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న గ్రీవెన్స్ డేలో భాగమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖలకు అనుసంధానం చేసి, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు అన్ని ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలో అప్ చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

**రంజాన్ మాసం సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 22వ డివిజన్‌లో టీడీపీ నాయకులు సయ్యద్ చాంద్ మాతృమూర్తి జ్ఞాపకార్థం నిర్వహించిన పేదలకు వస్త్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. "రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సహనం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్రమైన కాలం. ఈ పవిత్ర నెలలో పేదలను ఆదుకునే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం. సయ్యద్ చాంద్ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఈ విధంగా పేదలకు సహాయం చేయడం అభినందనీయం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశంసించారు.

## మోదీ - చంద్రబాబుల డబుల్ ఇంజన్ పాలనతోనే రైతులకు స్వర్ణయుగం : ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల (చైతన్యరథం): నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమం పండుగలా సాగింది. బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావనతో కలిసి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని మొత్తం 18,385 మంది లబ్ధిదారులైన రైతులకు గాను రూ.10,32,00,000 విలువైన భారీ చెక్కును జిల్లా జాయింట్ కలెక్టర్ భావనతో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పంపిణీ చేశారు. సభకు చేరుకునే ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులతో మమేకమయ్యారు. మండుటెండలో రైతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. "రైతు కళ్లలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని సాగునీటి సౌకర్యం నుండి మద్దతు ధర వరకు రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం" అని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**◆ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ**



విజయవాడ (చైతన్యరథం): ప్రజా సమస్యలను స్వయంగా తెల్సుకునేందుకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యాక్రమం శుక్రవారం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనరాధ, గద్దె క్రాంతి కుమార్ హాజరై ప్రజల నుంచి సమస్యలపై వినతిపత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యల గురించి అస్సలు పట్టించుకోలేదని చెప్పారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరించే విధంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు.

## ఎంఎస్ఎంఈ పరిశ్రమల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**◆విజయవాడలో MSME ఇండస్ట్రీస్ అసోసియేషన్ EXPO- 2026 ప్రారంభం**

**◆ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావుతో కలిసి ఎక్స్‌పోను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (MSME)పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి MSME పరిశ్రమల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం సైతం సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ లబ్బీపేట ఎస్.ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఏపీ ఎం.ఎస్.ఎం.ఈ ఇండస్ట్రీయస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన MSME EXPO– 2026ను ఎంపీ కేశినేని శివనాథ్ స్థానిక ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్‌రావు కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా EXPO లో ఏర్పాటు చేసిన సుమారు 100కు పైగా వివిధ పరిశ్రమలకు చెందిన స్టాల్స్‌ను, ఆయా పరిశ్రమల ఉత్పత్తులను ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. మూడు రోజులపాటు నగరంలో జరగనున్న MSME EXPO ప్రారంభ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.... హైదరాబాద్ వంటి ప్రాంతంలో ఎం.ఎస్.ఎం.ఈ పరిశ్రమలు త్వరితగతిన వృద్ధి చెందుతాయని, రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నంలో సైతం ఎం.ఎస్.ఎం.ఈ పరిశ్రమలు వృద్ధి చెందుతున్నాయి అంటే దానికి ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ కృషి, చిన్న వ్యాపారుల సంకల్పం ఎంతో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి ఇంటిలోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని సంకల్పంతో పారిశ్రామిక అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ప్రభుత్వ సంకల్పం ఆచరణలో నిజం కావాలంటే MSME పరిశ్రమల అభివృద్ధితోనే సాధ్యపడుతుందన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ పరిశ్రమల స్థాపనతో క్షేత్రస్థాయిలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని, ప్రభుత్వం సంకల్పించిన నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన ఆచరణలో జరుగుతుందన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ పరిశ్రమల అభివృద్ధికి , స్థాపనకు ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందిస్తుందని, ఎన్టీఆర్ జిల్లాలో కూడా ఎం.ఎస్.ఎం.ఈ పరిశ్రమలు వృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. విజయవాడలో ఏర్పాటుచేసిన ఎక్స్పో తరహాలోనే రానున్న కాలంలో జిల్లాలోని జగ్గయ్యపేట, మైలవరం ప్రాంతాలలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎక్స్పోలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దేశీయ పరిశ్రమల ఉత్పత్తులనే కాకుండా రాష్ట్రంలో పరిశ్రమలు తయారుచేసిన ఉత్పత్తులతో ఎక్స్‌ఫో ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ.... చంద్రబాబు నోటి వెంట పారిశ్రామిక అభివృద్ధి అనే మాట వచ్చిందంటే అది జరిగి తీరుతుంది అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం ఉపాధి కల్పన జరగాలంటే ఎం.ఎస్.ఎం.ఈ పరిశ్రమలు మరింతగా స్థాపన జరగాలన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ రంగానికి ప్రభుత్వ సహకారం పూర్తిగా ఉంటుందని చెప్పారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన (చైతన్యరథం): రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అన్నదాత సుఖీభవ పథకంతో రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగంగా శుక్రవారం రైతుల ఖాతాల్లో నేరుగా రూ.6 వేలు జమ చేయడం జరిగిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగితకృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాలకు నగదు బదిలీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వారి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధిభాగంగా ఇచ్చే రూ.6000కు రాష్ట్ర ప్రభుత్వ వాటా కలిపి దాదాపు 70 లక్షల రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేరుతుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. పెడన నియోజకవర్గ పరిధిలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, చివరి భూమి వరకు నీరు అందించే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద నియోజకవర్గంలో 24,202 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4,000లు చొప్పున 9.68 కోట్లు కేంద్ర ప్రభుత్వం వాటాగా రూ.3.87 కోట్లు, మొత్తంగా రూ.13.55 కోట్లు రైతు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పాలనకు దర్పణం పడుతున్న 'ప్రజాదర్బారు'



మైలవరం (చైతన్యరథం): ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు 'ప్రజాదర్బారు' కార్యక్రమ నిర్వహణ దర్పణం పడుతోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో శుక్రవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బారు) నిర్వహించారు. మొత్తం 50 మంది అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి, పెన్షన్లు, దివ్యంగుల సర్టిఫికెట్లు మంజూరు, వివిధ రెవెన్యూ సేవలు, పోలీసు సేవలకు సంబంధించి అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం (పి.జి.ఆర్.ఎస్) ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసి జవాబుదారీతనంతో పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజదర్బార్ వేదికలో అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడ వచ్చే సమస్యలను నెల రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ప్రజా సమస్యల పరిష్కారం

## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు (చైతన్యరథం): ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్‌లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీ ఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకుని వినతులు స్వీకరించారు. అర్జీలను సమగ్రంగా పరిశీలించి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. వినతులను పరిష్కరించి ఆ విషయాన్ని అర్జీదారులకు తెలియజేయాలని, ఆర్థికపరమైన వాటి గురించి ఎప్పటి లోపల పూర్తి చేస్తామో తెలియజేయాలన్నారు. అర్జీల పరిష్కార విషయంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ డీఈ రమణ, హౌసింగ్ డీఈ శ్రీధర్, డీటీ ఇబ్రహీం, మొదలియర్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, తెదేపా నరగ అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చయప్ప, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పూతలపట్టు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన పూతలపట్టు శాసనసభ్యుడు డాక్టర్ కలికిరి మురళీమోహన్

# అభివృద్ధి పనులకు శ్రీకారం

## శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు (చైతన్యరథం): నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. ముందుగా 18వ డివిజన్ చెరువుకొమ్ముపాలెం ఎస్సి కాలనీలో 1.22 కోట్లతో నిర్మించిన సీసీ డ్రైన్‌కు ప్రారంభోత్సవం జరిగింది. కొత్తమామిడిపాలెం నందు 77.50 లక్షలతో కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రైన్‌కు శంకుస్థాపనజరిగినది. తదుపరి 15వ డివిజన్ అన్నవరప్పాడు 1వ లైన్ నుండి 4వ లైన్ వరకు 40 లక్షలతో కొత్తగా నిర్మించనున్న సీసీ డ్రైన్ కు శంకుస్థాపన జరిగి రామ్ నగర్ 6వ లైన్ వద్ద నుండి 10వ లైన్ వరకు గ్రీన్ బెల్ట్ వెంబటి 33 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన జరిగింది. ఈరోజు సుమారుగా 2 కోట్ల 73 లక్షల యాభై వేలు రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరావు, కార్పొరేటర్లు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.






# యర్రగొండపాలెంలో ప్రజాదర్బార్

## పాల్గొన్న టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో నుండి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతు బాంధవులు మోదీ, చంద్రబాబు

## రైతులకు మెగాచెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి




కందుకూరు (చైతన్యరథం): వ్యవసాయ రంగానికి జీవం పోయడంలో, రైతులను ఆదుకోవడంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం కందుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావు, నియోజకవర్గంలోని 31,853 మందికి సంబంధించి 13.88 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రైతులకు మెగాచెక్కును అందించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రెండు మినీ ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఫుడ్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మండలంలోని 7,745 మంది రైతులకు 4.52 కోట్లు, గుడ్లూరు మండలంలోని 6,632 మంది రైతులకు 3.88 కోట్లు, వలేటివారిపాలెం మండలంలోని 6,365 మందికి 3.68 కోట్లు, లింగసముద్రం మండలంలో 5,764 మందికి 3.28 కోట్లు, ఉలవపాడు మండలంలో 5,347 మంది రైతులకు 2.96 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 12.74 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 5.58 కోట్లు కేటాయించిందని చెప్పారు.



మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి కొనకనమిట్ల మండలంలోని వెలిగొండ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరుగుతున్న ఒంగోలు జాతి పశుప్రదర్శన పోటీలలో సీనియర్ విభాగంలో జరుగుతున్న పోటీలను వీక్షించారు. అనంతరం న్యూ కేటగిరీ విభాగం విజేతలకు ప్రైజ్ మనీని అందజేశారు.

పీఎం, కిసాన్, అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం దొనకొండ మండలం, భూమనపల్లి గ్రామంలో జరిగింది. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వ్యవసాయ శాఖా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.






## రూ. 5 లక్షల ప్రమాద భీమా అందజేసిన ఎమ్మెల్యే కావ్య

కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు పెపాల దర్గాబాబు విద్యుత్ షాక్ కు గురై ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంత్రి నారా లోకేష్ గారు పంపిన 5 లక్షల రూపాయల సహాయంను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు శుక్రవారం దర్గా బాబు భార్య హైమావతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామానికి చెందిన నాయకులు నాయుడు రామ్ ప్రసాద్, ప్రసన్న కుమార్, జలరావు పాల్గొన్నారు.



రైతన్నా...మీకోసం కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం (చైతన్యరథం): రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలోని బుక్కపట్నం మండల కేంద్రంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ 3విడత ద్వారా రైతుల ఖాతాల్లో రూ.6 వేలు జమ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జేసి మంత్రి మౌర్య భరద్వాజ్,ఆర్డీఓ సువర్ణ, జిల్లా వ్యవసాయాధికారి కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ చైర్పన్ పూల శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదికి 20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రైతుల ఖాతాలో మూడు విడుతలుగా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మందికి రూ.6600 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 44 348 మంది రైతులకు 26. 10 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో సుమారు 2,65,040 మంది రైతులకు రూ.155.26 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విధానాన్ని తీసుకొచ్చారని తెలిపారు. వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందే విధంగా రైతులకు రాయితీతో పంట సాగు డ్రోన్లు ,మందుల పిచికారీ డ్రోన్లు సాంకేతిక పరిజ్ఞానం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో ఐటీ విప్లవ కర్త ముఖ్యమంత్రి చంద్రబాబే అని కొనియాడారు. ప్రభుత్వం వ్యవసాయ రైతాంగానికి ప్రభుత్వ రాయితీతో అందిస్తున్న డ్రిప్పు స్పింకర్లు డ్రోన్లు వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతాంగాన్ని కోరారు.జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం కింద ఏడాదికి 20 వేలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా డబ్బులు జమ చేస్తోందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ రాయితీ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ది పొందిన 44348 మంది రైతులకు రూ.26.10 కోట్లు నిధుల చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆర్డిఓ సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య మండల వ్యవసాయ అధికారి నటరాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు యశోద రాయుడు, శ్రీనివాసులు, సొసైటీ అధ్యక్షులు చెన్నకృష్ణ, మండల వ్యవసాధికారి నటరాజ్, తహసీల్దార్ నరసింహులు, ఎంపీడీఓ గంగులప్ప, మార్కెట్ యార్డ్, సాగునీటి సంఘం పాలకవర్గ సభ్యులు, సహకార సొసైటీ సభ్యులు రైతులు, కూటమి పార్టీల సభ్యులు చింతా మల్లిరెడ్డి, లావణ్య , సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 3వ విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



# పంటపొలాల్లో ఎమ్మెల్యే నంద్యాల పరిశీలన

ప్రొద్దుటూరు (చైతన్యరథం): పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా పంట పొలాలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పరిశీలించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం కామనూరు గ్రామంలో పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా మొదటగా పంట పొలాలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్ల వెంట మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ అనిత, ప్రొద్దుటూరు వ్యవసాయాధికారి వరహరి, రాజుపాలెం ఏఓ రామకృష్ణారెడ్డి, కామనూరు గ్రామ పంచాయతీ సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# ప్రగల్భాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు

## గత వైసీపీ పాలకులపై విరుచుకుపడిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం (చైతన్యరథం): కూటమి మేనిఫెస్టో అమల్లో భాగంగానే అన్నదాత సుఖీభవ, పీఎమ్ కిసాన్ నిధులు విడుదల చేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శెట్టూరు మండలం బసంపల్లి గ్రామంలోని మామిడి వ్యవసాయ క్షేత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా రైతులకు అందిస్తున్న పీఎమ్ కిసాన్, అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధులను రైతు ఖాతాల్లోకి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు 2675.97 కోట్ల రూపాయలు లబ్ది చేకూరనుండగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 50595 మంది రైతులకు 30.27 కోట్ల రూపాయలు రైతులకు వారి ఖాతాల్లోకి జమ చేయడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వం రైతులకు కనీసం ఎలాంటి సబ్సిడీ ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురిచేసిందని నేడు అలాంటి పరిస్థితి లేకుండా రైతులను అవసరమైన వ్యవసాయ యంత్రాలు, యంత్ర పరికరాలు, డ్రిప్పు, స్పింకర్లు అందిస్తూ అండగా నిలుస్తోందని అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్ట్ కు టెండర్లు పిలుస్తున్నాం మరిన్ని ఎక్కువ నీళ్ల



తీసుకువస్తామని ప్రగల్భాలు పలికిన మీరు కనీసం ఒక్క చుక్క నీరు కూడా ఎక్కువ తీసుకురాలేదని, అదే మా ముఖ్యమంత్రి హంద్రీనీవా పనులు చేసి నేడు జిల్లాకు నీళ్లు తీసుకువచ్చి జిల్లాలో ప్రతి చెరువుకు నీళ్లు ఇచ్చారని, ఒక్క కళ్యాణదుర్గం ప్రాంతానికి మాత్రమే నీళ్లు రావాల్సి ఉందని అది కూడా త్వరలోనే పూర్తి చేసి మన ప్రాంతానికి కూడా నీళ్లు తీసుకువస్తామని తెలిపారు.

# ఘనంగా మహిళా కవయిత్రి మొల్ల జయంతి

## పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం (చైతన్యరథం): పట్టణంలోని తర్లుపాడు రోడ్‌లో మహిళా కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. మొదటిగా మొల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మొల్లమాంబ వారసులు ఇప్పటికి ఈ జయంతి ఉత్సవాలు జరపడం విశేషమని అన్నారు. మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రి అని వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదించారని అదే "మొల్ల రామాయణం "అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం, జనసేన నియోజకవర్గం ఇంచార్జి ఇమ్మడి కాశీ నాధ్, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

## ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): వ్యవసాయంలో కొత్తతరాన్ని ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అన్నదాత సుఖీభవ వంటి పథకాల్ని తీసుకొచ్చిందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అన్నదాత సుఖీభవ 3వ విడుత నిధుల విడుదల కార్యక్రమం బత్తలపల్లి మండల కేంద్రంలో ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో పాటు ఆర్డీఓ, ఎండీఓ, వ్యవసాయశాఖ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఎండీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను శ్రీరామ్ తో పాటు ఇతర నాయకులు, అధికారులు పరిశీలించారు. రైతులతో పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గంలో 3వ విడత సుమారు 38వేల 900మంది రైతులకు గాను మొత్తం రూ.22.81 కోట్ల రూపాయలు జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అనేది రైతులను మెప్పించడానికో లేదా తాము ఇది ఇస్తున్నామని గర్వంగా చెప్పుకోవడానికో ఇస్తున్నది కాదన్నారు. ప్రతి రంగంలోనూ కొత్త తరాన్ని ప్రోత్సహించేందుకు సబ్సిడీలు ఇస్తున్నట్లుగా.. వ్యవసాయానికి కూడా తమ సహకారం ఉంటుందని.. కొత్త తరం రావాలని వారికి మా సహకారం ఉంటుందని చెప్పడానికే ఈ పథకం అన్నారు. వ్యవసాయం అనేది పురాతనమైన వృత్తి అని.. రైతు నాగలి పట్టకపోతే.. ఏ రాజ్యమూ ఉండదన్నారు. అందుకే ఈ వ్యవసాయంలో కొత్త తరం రైతులు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే వ్యవసాయాన్ని పూర్తి స్థాయిలో నిలబెట్టుకోవాలి.. రైతును గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ ప్రాంతానికి వెళ్లినా ఆ ప్రాంత రైతులతో ముఖాముఖి ఏర్పాటు చేసి వారి సమస్యల గురించి చర్చిస్తుంటారన్నారు. వారి సమస్యల పరిష్కారానికి వినూత్నంగా ఆలోచించి.. వ్యవసాయానికి టెక్నాలజీ జోడిస్తున్నారన్నారు. అందులో భాగంగానే దాదాపు రెండు దశాబ్దాల క్రితమే డ్రిప్పు, స్ప్రింక్లర్లు తీసుకొచ్చారన్నారు. ఇప్పుడు డ్రోన్ల ద్వారా పురుగుల మందు స్ప్రేయింగ్ చేస్తున్నారన్నారు. రియల్ టైం గవర్నెన్స్ లో భాగంగా శాటిలైట్ ద్వారా ఏ భూమిలో ఏ ఎరువులు వేయాలన్నది కూడా ముందే నిర్ణయిస్తున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మరోసారి హంద్రీనీవా పనులు వేగం పుంజుకున్నాయన్నారు. ఆ ప్రాజెక్టును సంపూర్ణంగా పూర్తి చేస్తున్నారన్నారు. పీఏబీఆర్ కుడికాలువకు ఎప్పుడు నీరు విడుదల చేసినా.. గొడవలు, రాత్రిళ్లు కాలువల వెంబడి పహారాలు కాయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఈసారి అలాంటి అవసరం లేకుండా హంద్రీనీవా–పీఏబీఆర్ కుడికాలువను అనుసంధానం చేయబోతున్నట్లు చెప్పారు. ఇందులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మంత్రి సత్యకుమార్ కృషి ఎంతో ఉందన్నారు. వచ్చే ఏడాది నుంచి పీఏబీఆర్ కుడి కాలువలో హంద్రీనీవా నీరు ప్రవహిస్తుందన్నారు. అయితే నీరు శ్రీశైలం నుంచి ఇక్కడి వరకు రావడానికి ప్రభుత్వం చాలా ఖర్చు చేస్తోందన్నారు. బిస్లరీ వాటర్ కన్నా ఖరీదుగా నీరు మారిందన్నారు. అందుకే ఏ రైతు నీటిని వృథా చేయవద్దని, వర్షపు నీటిని వడిసి పట్టుకోవాలని సూచించారు. మరోవైపు అన్నదాత సుఖీభవ 3వ విడత నిధుల విడుదల ద్వారా రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోందని, అందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు ముందస్తుగా తెలియజేస్తున్నట్లు శ్రీరామ్ చెప్పారు.

# తెలుగు వారి అభ్యున్నతే లక్ష్యం

- 'నాట్స్' నూతన చైర్మన్ కిషోర్ కంచర్ల
- డాలస్‌లో ఘనంగా బోర్డు తొలి సమావేశం
- సరికొత్త లక్ష్యాలతో ముందుకు సాగుతామని ప్రకటన




**టెక్సాస్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'నాట్స్' బోర్డు కీలక సమావేశం డాలస్‌లో జరిగింది. నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కిషోర్ కంచర్ల నేతృత్వంలో జరిగిన తొలి కార్యవర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇది కేవలం ఒక సమావేశంగానే కాకుండా రాబోయే రెండేళ్లలో తెలుగు వారి కోసం చేయబోయే అద్భుతమైన కార్యక్రమాలకు పునాదిగా నిలిచింది.

**30 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ప్రతినిధులు**

కిషోర్ కంచర్ల ఆహ్వానం మేరకు అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, కార్యనిర్వాహక సభ్యులు, నాట్స్ చాప్టర్ కో–ఆర్డినేటర్లు తరలివచ్చారు. సుమారు 60 మందికి పైగా కీలక సభ్యులు పాల్గొన్న సమావేశంలో 'నాట్స్'ను అమెరికాలోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు.

**సేవ, సంస్కృతి పరిరక్షణే ధ్యేయం**

"భాషే రమ్యం–సేవే గమ్యం" అనే నినాదాన్ని విధానంగా మార్చుకుని 'నాట్స్' పని చేస్తుందని చైర్మన్ కిషోర్ కంచర్ల పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సేవా పరిధిని మరింత విస్తరించాలనే లక్ష్యంతో పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశాలు జరుగుతుంటాయని, అయితే ఈసారి కొత్త నాయకత్వం ఉత్సాహవంతులైన కొత్త సభ్యుల చేరికతో సమావేశం మరింత ఫలప్రదంగా జరిగిందని 'నాట్స్' అధ్యక్షుడు శ్రీహరి మందాడి తెలిపారు. తమ సంఘం ఎప్పుడూ మహిళలకు, పిల్లలకు ప్రాధాన్యత ఇస్తుందని... అందుకే 'మహిళా సంబరాలు', 'బాలల సంబరాలు' వంటి కార్యక్రమాలను మరింత వినూత్నంగా నిర్వహించాలని నాట్స్ బోర్డు సభ్యురాలు బిందు యలమంచిలి తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా కేవలం సామాజిక సంక్షేమం, విద్య, ఆరోగ్యంపై దృష్టి పెడతామని




డాక్టర్ అను కొత్తతో పాటు ఇతర నేతలు స్పష్టం చేశారు. కేవలం తెలుగు వారికే కాకుండా అమెరికాలోని స్థానిక అవసరాలకు కూడా స్పందిస్తామని 'నాట్స్' ప్రెసిడెంట్ ఎలక్ట్ రాజ్ అల్లాడ వెల్లడించారు.

నాట్స్ పనితీరులో పారదర్శకత, వేగం పెంచడానికి బైలాస్ కమిటీ, హెల్ప్‌లైన్ కమిటీ, ఈసీ సెలక్షన్ కమిటీ వంటి విభాగాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశంలో అడుగులు పడ్డాయి.

సుదీర్ఘ కాలంగా అమెరికాలో తెలుగు వారికి సేవలు అందిస్తున్న 'నాట్స్' సంస్కృతిని కాపాడుతూ వస్తున్న నూతన చైర్మన్ కిషోర్ కంచర్ల ఆధ్వర్యంలో మరింత ఉన్నత స్థాయికి చేరుతుందని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

తనపై ఉంచిన ఈ గౌరవం నమ్మకానికి నిదర్శనమని నాట్స్ బోర్డు సభ్యులకు, డాలస్ మిత్రులకు కిషోర్ ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలో ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించినా మన మూలాలు ఎప్పుడూ తెలుగు మట్టిలోనే ఉంటాయని ఆయన గుర్తు చేశారు. ఒక మనిషి తన కోసం తాను జీవించినప్పుడు కాదు కష్టాల్లో ఉన్న సాటి మనిషికి చేయూతనిచ్చినప్పుడే గొప్పవాడు అవుతాడు అని కిషోర్ అన్నారు. 'నాట్స్' పుట్టింది సాటి తెలుగు వారికి తోడుగా ఉండటానికే అని స్పష్టం చేశారు.

తన రెండేళ్ల పదవీ కాలంలో 'సేవ' అనే పునాది మీదనే నాట్స్ ప్రయాణం సాగుతుందని కిషోర్ కంచర్ల ప్రకటించారు. అమెరికాలో ఉన్నా, తెలుగు రాష్ట్రాల్లో ఉన్నా.. కష్టాల్లో ఉన్న తెలుగు వారికి 'మేమున్నాం అని భరోసా ఇచ్చే మొదటి గొంతు నాట్స్ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న విద్యార్థులకు, అనారోగ్యంతో ఉన్న నిరుపేదలకు, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు చేసే చిన్న సాయం వారి జీవితాల్లో పెద్ద వెలుగు నింపుతుందని... ఆ తృప్తి కోసమే అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.

నాట్స్ కార్యకలాపాలు కేవలం ఈవెంట్లకే పరిమితం కాకుండా ఒక గొప్ప మానవతా యజ్ఞంలా సాగుతున్నాయని.. దీనిని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు సభ్యులంతా తనతో కలిసి రావాలని కిషోర్ కోరారు. అందరూ కలిసికట్టుగా నాట్స్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిద్దామని, తెలుగు వారి కీర్తిని దశదిశలా చాటుదామని నాయకులను ఉత్సాహపరిచారు.

కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా కేవలం సేవనే లక్ష్యంగా పెట్టుకున్న 'నాట్స్' ఒక క్రమశిక్షణ కలిగిన సైన్యంలా పని చేస్తోందని సలహా మండలి సభ్యుడు డాక్టర్ కొత్తా శేఖరం పేర్కొన్నారు. ఫ్రిస్కో మేయర్ అభ్యర్థి మార్క్ హిల్ కూడా హాజరయ్యారు. 'నాట్స్' ఎంతో వైభవంగా నిర్వహించిన ఈ వేడుకలో పలువురు సేవామూర్తులను పురస్కారాలతో సత్కరించారు.



**నాట్స్ ఖ్యాతిని మరింత పెంచేలా పనిచేద్దాం**

మనం సంపాదించే సంపద కన్నా, మనం పంచే ప్రేమ, అందించే సాయమే సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) బోర్డు చైర్మన్ కిషోర్ కంచర్ల అన్నారు. గ్రేప్వైన్‌లో జరిగిన నాట్స్ 'మీట్–అండ్–గ్రీట్'లో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సభికులనుద్దేశించి ఆయన చేసిన ప్రసంగం నూతనోత్తేజాన్ని నింపింది. నాట్స్ ఖ్యాతిని మరింత పెంచేలా పనిచేద్దామని సభ్యులకు పిలుపునిచ్చారు.

# మాతృ భూమిపై మమకారం

- మహిళా సాధికారతకు 'తానా' ఫౌండేషన్ అండ
- విజయవాడలో 100 కుట్టు యంత్రాల పంపిణీ




**విజయవాడ (చైతన్యరథం):** మాతృభూమిపై మమకారంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరో అద్భుత సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మహిళా సాధికారతను ప్రోత్సహించే లక్ష్యంతో Stitching Hope-Sewing Machines to Empower the Needy కార్యక్రమాన్ని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవసరమైన మహిళలకు 100 కుట్టు యంత్రాలను పంపిణీ చేశారు.

ఈ సేవా కార్యక్రమానికి తానా కోశాధికారి రాజా కసుకుర్తి ప్రాయోజకత్వం వహించగా తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ నల్లూరి శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణ వేదికపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా



అధ్యక్షురాలు, జడ్పీ మాజీ చైర్మన్ గద్దె అనురాధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఈ కార్యక్రమ లక్ష్యాన్ని వివరిస్తూ... Stitching Hope-Sewing Machines to Empower the Needy ద్వారా అవసరమైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ ఫౌండేషన్ చిన్న ప్రయత్నం చేస్తోందని తెలిపారు. తానా ఫౌండేషన్ ఎప్పుడూ "సేవే లక్ష్యం" అనే భావనతో పని చేస్తోందని, అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలను ఒకటిగా చేర్చి సమాజానికి తిరిగి ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. విద్య, ఆరోగ్యం, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో తానా ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.

"ఈ రోజు పంపిణీ చేస్తున్న కుట్టు యంత్రాలు కేవలం యంత్రాలు మాత్రమే కాదు. ఇవి ఆత్మవిశ్వాసానికి, ఆర్థిక స్వావలంబనకు, ఒక కుటుంబానికి కొత్త ఆశకు ప్రతీకలు" అన్నారు. ఈ యంత్రాలను అందుకునే మహిళలు తమ ప్రతిభ, కృషితో జీవనోపాధి మెరుగుపరుచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక చిన్న అవకాశం కూడా చాలా పెద్ద మార్పు తీసుకురాగలదన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన తానా ఫౌండేషన్ నాయకత్వానికి, స్థానిక నిర్వాహకులకు, వలంటీర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగం కావడం తనకు గర్వకారణమన్నారు.

తానా ఫౌండేషన్ సేవలను ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టీడీపీ మహిళా నేత గద్దె అనురాధ ప్రశంసించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ భారతదేశంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తానా ఫౌండేషన్ సేవా స్ఫూర్తి అభినందనీయమన్నారు.





# నేడు కోమటి జయరాం అభినందన సభ

**అమరావతి (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (నార్త్ అమెరికా)గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ సీనియర్ నాయకుడు కోమటి జయరాం అభినందన సభ శనివారం విజయవాడలో జరగనుంది. నగరంలోని పోరంకి దగ్గర మురళి రిసార్ట్స్‌లో జరిగే ఈ ఆత్మీయ అభినందన సభకు ఆయన మిత్రులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

అమెరికా నుంచి అనేకమంది ఎన్ఆర్ఐలు, దాదాపు వెయ్యికి మందికి పైగా అతిథులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలి వస్తున్నారు.

# చమురు నౌకలకు మార్గం సుగమం

## భారత్ చర్చల్లో ఇరాన్ అధికారుల సానుకూల స్పందన



దేశంలో వంటగ్యాస్ కొరతపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రయత్నిస్తుండగా.. వంటగ్యాస్ లభ్యతను పెంచేందుకు భారత్‌కు రావాల్సిన ఎల్పీజీ ట్యాంకర్ల కోసం ఇరాన్తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. భారత్‌కు పయనమైన 8 ఎల్పీజీ ట్యాంకర్లు ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం హర్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయాయి. వీటిని సురక్షితంగా జలసంధిని దాటించేందుకు భారత ప్రభుత్వం ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇందుకు ఇరాన్ అధికారులు సానుకూలంగానే స్పందిస్తున్నారని, త్వరలోనే ఆ ట్యాంకర్లు హర్మూజ్‌ను దాటే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఇప్పటికే పశ్చిమాసియా యుద్ధ జ్వాలల నుంచి రెండు చమురు నౌకలు చాకచక్యంగా బయటపడ్డాయి. ఇందులో ఒకటి బుధవారం భారత్‌కు చేరుకోగా.. మరొకటి రెండ్రోజుల్లో రానుంది. ఈ రెండింటి ద్వారా 3 మిలియన్ బ్యారెళ్ల చమురు అందుబాటులోకి రానుంది.

**కేరళలో 40శాతం హోటళ్లు బంద్**

ఇదిలాఉండగా, దేశంలో వంటగ్యాస్ కొరత ఆందోళనలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ఇప్పటికే పలు నగరాల్లో వాణిజ్య సిలిండర్లు దొరకట్లేదు. దీంతో హోటళ్ళు, రెస్టారంట్లు, హాస్టళ్ల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తాయి. ఇప్పటికే కొన్ని హోటళ్లు మూతపడ్డాయి. కేరళలో శుక్రవారం నాటికి 40శాతం రెస్టారంట్లు పనిచేయడం లేదు. ప్రత్యామ్నాయ కుకింగ్‌కు అవకాశం లేకపోవడంతో తాము వ్యాపారం నిలిపివేస్తున్నామని ఆయా రెస్టారంట్ల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. దేశంలో ఇంధన కొరత లేదని కేంద్రం ప్రకటించినప్పటికీ.. కొన్ని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలు, పెట్రోల్ బంకుల బయట ప్రజలు బారులు తీరడం ఆందోళన కలిగిస్తోంది.



# సీఈసీపై అభిశంసన తీర్మానం

## నోటీసులు అందజేసిన విపక్షాలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తులో అధికార భాజపాకు ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి. ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభల్లో అభిశంసన తీర్మానం నోటీసులు అందజేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. నోటీసులపై 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపీలు సంతకాలు చేసినట్లు సమాచారం. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన నోటీసు ఇవ్వడం ఇదే తొలిసారి. అయితే, సీఈసీ పక్షపాతంగా వ్యవహరించడం.. తదితర ఏడు అభియోగాలు మోపినట్లు తెలుస్తోంది.

విపక్ష ఇండియా కూటమిలో ఆన్‌ఆద్మీ పార్టీ లేనప్పటికీ.. విపక్షాల తీర్మానంపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. కొందరు స్వతంత్ర ఎంపీలు కూడా సంతకాలు చేయగా.. మరింత మంది ఎంపీలు ఈ తీర్మానానికి మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# తృణమూల్ నేతలకు చుక్కెదురు.!

## రాష్ట్రపతి నుండి దొరకని అప్పాయింట్‌మెంట్

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసేందుకు అపాయింట్మెంట్ కోరిన తృణమూల్ నేతలకు చుక్కెదురైంది. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి



ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్ లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర విమర్శలు చెలరేగాయి.

# కార్యకర్తల కోసం శశికళ కొత్తపార్టీ



ప్రకటించిన వీకే శశికళ తమిళనాడులో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అన్నాడీఎంకే బహిష్కృత నేత, మాజీ సీఎం దివంగత జయలలిత సన్నిహితురాలు వీకే శశికళ తన కొత్త పార్టీ పేరును ప్రకటించారు. దాని పేరు 'ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం' అని వెల్లడించారు. కొబ్బరి చెట్ల సమూహాన్ని పార్టీ గుర్తుగా ప్రకటించారు. శుక్రవారం తన అనుచరులతో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. తమ పార్టీ ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుందని, గుర్తు ఐక్యతకు చిహ్నామన్నారు. ఇటీవల కొత్త పార్టీ ప్రకటన సందర్భంగా శశికళ మాట్లాడుతూ, జయలలిత మరణం తర్వాత పార్టీలో సమస్యలు తలెత్తాయని, తాను ముఖ్యమంత్రిగా నియమించిన వ్యక్తి వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. తొమ్మిదేళ్లు మౌనంగా ఉన్నానని, ఇకపై ఉండటం కుదరదని, ఇంకా మౌనంగా ఉంటే కార్యకర్తలకు, ప్రజలకు ద్రోహం చేసినట్లు అవుతుందన్నారు.



# కష్టకాలంలో దేశానికి నష్టం కలిగిస్తున్నారు

## ప్రధాని నరేంద్ర మోదీ మండిపాటు, కోవిడ్ మాదిరిగానే సంక్షోభాన్ని అధిగమిస్తామని నమ్మకం

దేశంలో ఎల్పీజ్ లభ్యతపై భయాందోళనలు సృష్టిస్తున్న వారిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారు దేశానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత సంక్షోభంలో కొందరు వ్యక్తులు బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ 'ఎన్ఎక్స్ టీ' సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ఈ రోజు దేశంలో భయాందోళనలు. సృష్టించడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారు. తమ ఎజెండాను నడపాలని అనుకుంటున్నారు. అలా చేయడం ద్వారా జనం ముందు తమ డొల్లతనాన్ని వారే బయట పెట్టుకుంటున్నారు. దేశానికి నష్టం కలిగిస్తున్నారు. యుద్ధ ప్రభావం అన్ని దేశాలపైనా ఉంది. భారత్ కూడా ఈ సమస్య నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తోంది. కోవిడ్ నుంచి ఎలా బయటపడ్డామో ప్రస్తుత సంక్షోభాన్నీ అలానే అధిగమిస్తామన్న నమ్మకం నాకుంది" అని మోదీ పేర్కొన్నారు. మరోవైపు ఎల్పీజీ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం, సహజ వనరుల మంత్రిత్వశాఖ ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి సారించింది. వంట ఇంధనం కోసం రెగ్యులర్ కోటా కింద విడుదల చేసే కిరోసిన్‌కు అదనంగా మరో 48 వేల కిలో లీటర్లను రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన లబ్దిదారులకు మరిన్ని వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లు కూడా విడుదల చేస్తామని ఆ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. ఆతిథ్య, రెస్టారెంట్ రంగాల్లో బయోమాస్, బొగ్గు తదితర ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించుకొనేందుకు ఓ నెల రోజులు పాటు అనుమతి ఇవ్వాలని పర్యావరణ సంస్థలను కోరినట్లు ఆమె తెలిపారు. గ్రామీణ వినియోగదారుల ఎల్పీజీ బుకింగ్ గడువును ప్రస్తుతమున్న 25 రోజుల నుంచి 45 రోజులకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు పార్లమెంటులో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ మాట్లాడుతూ.. 33 కోట్ల కుటుంబాల వంటగదుల్లో గ్యాస్‌కు లాంటి కొరత రాకుండా చూడటం ప్రభుత్వ ప్రధమ ప్రాధాన్యమని చెప్పారు. దేశీయ సరఫరాకు పూర్తి రక్షణ కల్పించామని, సరఫరా చక్రంలో ఏ మార్పూ చేయలేదని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనంత అవాంతరాలు ఎదురైన తరుణంలో ఎల్పీజీ ఉత్పత్తిని 28శాతం పెంచామని చెప్పారు. మన ముడిచమురు అవసరాల్లో 45శాతం గతంలో హర్మూజ్ జలసంధి ద్వారా దిగుమతి అయ్యేదని, ఇప్పుడు ఇతర మార్గాల్లో 70 శాతం తెచ్చుకుంటున్నామని వివరించారు. చమురుశుద్ధి కర్మాగారాలు పూర్తిసామర్థ్యంతో పనిచేస్తున్నాయని చెప్పారు. బుక్ చేసిన రెండున్నర రోజుల్లో ఇళ్లకు ఎల్పీజీ సిలిండర్లు వస్తున్నాయని స్పష్టంచేశారు. వాణిజ్య ఎల్పీజీపై ఎలాంటి నియంత్రణా లేదన్నారు. ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చని చెప్పారు. ప్రపంచ పరిణామాల ప్రభావం గ్యాస్. ధరలపై పడకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

# లింకన్‌పై ఇరాన్ దాడి!



**- బాలిస్టిక్ క్షిపణితో కొట్టినట్టు ప్రకటన**
**- నౌక పరిస్థితిని చెప్పని యూఎస్ దళాలు**

అమెరికా విమాన వాహకనౌక అబ్రహాం లింకన్‌పై దాడి చేసినట్టు ఇరాన్ ప్రకటించింది. తమ బాలిస్టిక్ క్షిపణులు అమెరికా యుద్ధ విమానాన్ని ఢీకొట్టినట్టు వెల్లడించింది. దాంతో అది పనిచేయడం లేదని, గల్ఫ్ జలాలనుంచి వెనక్కి తగ్గిందని పేర్కొంది. అయితే అమెరికా ఈ ప్రకటనను తోసిపుచ్చింది. ఇరాన్‌పై అమెరికా చేస్తోన్న 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'కి ఈ నౌక మద్దతిస్తూనే ఉందంటూ ఇరాన్ ప్రకటనలను ఖండించింది. ఈమేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. అమెరికా మీడియా కథనాల ప్రకారం.. అబ్రహాం లింకన్‌కు అతిదగ్గరగా ఓ ఇరాన్ పడవ వచ్చింది. దానిని గుర్తించిన అమెరికా దళాలు కాల్పులు జరిపాయి. అయితే ఈ ఘటనలో యూఎస్ నౌక దెబ్బతిన్నదా? లేదా? అని మాత్రం పేర్కొనలేదు. ఇక, ఇరాన్ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ట్రంప్ సేనలు దీనిని దక్షిణ చైనా సముద్రంనుంచి పశ్చిమాసియాకు తరలించాయి. ఇందులో ఎనిమిది స్క్వాడ్రన్ల యుద్ధ విమానాలుంటాయి.

అబ్రహాం లింకన్‌పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. యుద్ధం ప్రారంభమైన మూడు రోజుల తర్వాత నాలుగు క్షిపణులతో దాడి చేశామని చేసిన ప్రకటన కలకలం సృష్టించింది. అయితే ఆ ప్రకటనలో నిజం లేదని అప్పుడు కూడా అమెరికా తోసిపుచ్చింది. ఇరాన్‌వద్ద భారీస్థాయిలో హైపర్‌సోనిక్ నౌకా విధ్వంసక క్షిపణులు ఉన్నప్పటికీ అవి అమెరికన్ విమాన వాహక నౌకను తాకడం దాదాపుగా అసాధ్యమనే చెబుతుంటారు.

**ఈ నౌక ప్రధాన బలం దాని యుద్ధ విమానాలే..**

యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌పై ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్, ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు సహా అనేక విమానాలున్నాయి. ఇవి శత్రువుపై దాడి చేయడంతోపాటు విమాన వాహకనౌకను రక్షించే సామర్థ్యాన్ని కలిగిఉన్నాయి. పోరు సమయంలో విమాన వాహక నౌక సాగరంలో స్థిరంగా ఉండదు. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో కదులుతుంటుంది. రియల్‌టైమ్ ఉపగ్రహ నెట్‌వర్క్ లేకుండా దీని జాడను ఎప్పటికప్పుడు పసిగట్టడం కష్టం. యూఎస్ఎస్ అబ్రహాం లింకన్ ప్రస్తుతం అరేబియా సముద్రంలో.. ఇరాన్ తీరానికి దూరంలో వ్యూహాత్మక ప్రదేశంలో సంచరిస్తున్నట్టు తెలుస్తోంది.

**జెరాల్డ్‌లో మంటలు..**

ఇరాన్ సమీపంలో మోహరించిన అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌లో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. "జెరాల్డ్‌లోని లాండ్రీ ప్రదేశాల్లో ఈ మంటలు చెలరేగాయి. అయితే అందుకు యుద్ధం కారణం కాదు. ఆ మంటలను ఆర్పేశాం. నౌకలోని ప్రొపల్షన్ ప్లాంట్‌కు ఎలాంటి డ్యామేజ్ జరగలేదు. గాయపడిన ఇద్దరు నావికులకు చికిత్స అందుతోంది. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ నౌక ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా ఎర్రసముద్రంలో తన సహకారాన్ని కొనసాగిస్తోంది" అని సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.

# దద్దరిల్లిన టెహ్రాన్

**- భారీ పేలుళ్లతో కంపించిన నగరం**



ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు సంభవించింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా టెహ్రాన్ స్క్వేర్‌లో ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తుండగా.. ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. ఇరాన్‌లోని మరో నగరం ఖజ్విన్‌లోనూ భారీ పేలుడు సంభవించింది. ఈ దాడులు ఎవరు చేశారనే విషయం తెలియరాలేదు. అయితే, ఖజ్విన్, టెహ్రాన్‌లో పేలుళ్లు జరుపుతామని ఇజ్రాయెల్ ముందే హెచ్చరించింది. మరోవైపు.. దాడులు జరుగుతున్నప్పటికీ వేలాదిమంది పౌరులు టెహ్రాన్ వీధుల్లోకి వచ్చి ఇజ్రాయెల్, అమెరికాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండటం గమనార్హం.

**ఏం జరుగుతుందో చూడండి: ట్రంప్**



ఇరాన్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. మతిచెడిన నేతలకు ఇవాళ ఏం జరుగుతుందో మీరే చూస్తారన్నారు. "ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యింది. వైమానిక దళం కూడా ఇక ఉండదు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. వారి నాయకులు తుడిచిపెట్టుకుపోయారు. 47 ఏళ్లుగా అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నా" అని సోషల్ మీడియాలో ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఇరాన్ త్వరలో లొంగిపోనుందని ఇటీవల జరిగిన జీ7 నేతల వర్చువల్ సమావేశంలో ట్రంప్ పేర్కొన్నట్లు యాక్సియోస్ వార్తా సంస్థ కథనం వెల్లడించింది.

# ఇరాన్ కొత్త సుప్రీంకు గాయాల

అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ నూతన సుప్రీం లీడర్ ఇటీవల ఓ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరాన్ నూతన సుప్రీం లీడర్ తీవ్రంగా గాయపడ్డారని, గుర్తుపట్టలేని విధంగా మారినట్టు భావిస్తున్నామని తెలిపింది. ఈ మేరకు అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# తరలిన మిస్సైల్ రక్షణ వ్యవస్థ

- **అమెరికా నిర్ణయంపై ద.కొరియా అసంతృప్తి**
- **గల్ఫ్ యుద్ధం తరువాత ఇవ్వాలంటున్న లీ జె మ్యుంగ్**





గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడుల నేపథ్యంలో అమెరికా అప్రమత్తమైంది. ఆ దేశాలపై ఇరాన్ దాడులనుంచి రక్షణ కోసం చర్యలు ప్రారంభించింది. దీనిలో భాగంగా గల్ఫ్ దేశాలకు అమెరికా సిద్ధం చేసిన డిఫెన్స్ రక్షణ వ్యవస్థను తరలిస్తోంది. టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ (టీహెచ్ఏఏడీ) మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ అని పిలిచే ఈ రక్షణ వ్యవస్థను అమెరికా.. గల్ఫ్ దేశాలకు తరలించడం ఇప్పుడు సంచలనంగా మారింది. కారణం.. ఈ వ్యవస్థ దక్షిణ కొరియాలో ఉండటమే. ఉత్తర కొరియాతో దక్షిణ కొరియాకు, అమెరికాకు ఉన్న శతృత్వం గురించి తెలిసిందే. అందుకే అటు దక్షిణ కొరియాకు అండగా ఉంటూనే, ఉత్తర కొరియాను ఎదుర్కొనేందుకు వీలవుతుందనే ఉద్దేశంతో అమెరికా.. దక్షిణ కొరియాలో టీహెచ్ఏఏడీ అనే మిస్సైల్ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. అయితే, ఇప్పుడు గల్ఫ్ దేశాలకు ఇరాన్ నుంచి రక్షణ కావాలి కాబట్టి.. ఈ సిస్టమ్‌ను చాలా వరకు మిడిల్ ఈస్ట్‌కు తరలిస్తోంది అమెరికా. ఇదే ఇప్పుడు దక్షిణ కొరియా అసంతృప్తికి కారణంగా నిలుస్తోంది. ఎందుకంటే ఈ వ్యవస్థ దక్షిణ కొరియా నుంచి వెళ్తే ఉత్తర కొరియానుంచి వచ్చే మిస్సైళ్లను అడ్డుకోవడం కష్టమవుతుంది. ఈ దేశ భద్రత ప్రమాదంలో పడుతోంది. అందుకే అమెరికా నిర్ణయంపై ద.కొరియా అసంతృప్తి వ్యక్తమవుతోంది. అమెరికా ఆర్మీ బేస్‌ను, డిఫెన్స్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోనిచ్చినప్పుడే దక్షిణ కొరియా ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం ఆ దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత అమెరికాదే. అలాంటిది ఇప్పుడు ఆ దేశ రక్షణకు ఉపయోగపడే టీహెచ్ఏఏడీని వేరే దేశాలకు తరలిస్తే తమ భద్రత ఎలా అని ద.కొరియా ఆందోళన చెందుతోంది. ద.కొరియాలో అమెరికాకు చెందిన ఆర్మీ బేస్ ఉంది. ఇక్కడ యూఎస్ అణ్వాయుధాలతోపాటు 28,500 మంది అమెరికన్ సైన్యం, సర్ఫేస్ టు ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వంటివి అమెరికా ఏర్పాటు చేసింది. అమెరికా నిర్ణయాన్ని ద.కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ వ్యతిరేకించారు. అయితే, ఇప్పుడు గల్ఫ్ మిషన్ పూర్తైన తర్వాత ఆ సిస్టమ్‌ను తిరిగి తమ దేశానికే తీసుకురావాలని ఆయన కోరుతున్నారు.

అలాగే దేశ రక్షణ కోసం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా డిఫెన్స్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని అక్కడి వారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో భారీ యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేస్తుంటే.. ఇరాన్.. ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాలు, టర్కీవంటి ఇతర దేశాలపై కూడా దాడులు చేస్తోంది. అందుకే ఇరాన్ దాడుల్నుంచి తమ మిత్ర దేశాలైన గల్ఫ్ కంట్రీస్‌ను రక్షించేందుకు అమెరికా డిఫెన్స్ సిస్టమ్ తరలింపు నిర్ణయం తీసుకుంది.

# రక్షణ బడ్జెట్ 278 బిలియాన్ డాలర్లు

**ఆమోదం తెలిపిన చైనా పార్లమెంట్**

అమెరికా సైన్యానికి దీటుగా తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు చైనా అనేక చర్యలు చేపడుతోంది. తాజాగా ఆ లక్ష్యానికి అనుగుణంగా చైనా పార్లమెంటు (నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్) గురువారం 278 బిలియన్ డాలర్ల రక్షణ బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే ఇది ఏడు శాతం ఎక్కువ. ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేయడంతోపాటు సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రగామిగా నిలవాలని పార్లమెంటు తీర్మానించింది. ఇందుకోసం చైనా ప్రభుత్వం రూపొందించిన పంచవర్ష ప్రణాళిక ప్రతిపాదనలపై దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. తమ ఆర్థిక అభివృద్ధి ప్రస్తుత అనిశ్చిత ప్రపంచంలో సుస్థిరతకు దోహదపడుతుందని చైనా పేర్కొంటోంది. "స్థిరంగా అభివృద్ధి చెందుతున్న చైనా.. అనిశ్చితి రాజ్యమేలుతున్న ప్రస్తుత ప్రపంచానికి సుస్థిరతను అందజేస్తుంది" అని అధికారిక పత్రిక 'ద పీపుల్స్ డైలీ' పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి చైనా పంచవర్ష ప్రణాళిక అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. చైనా ఆర్థిక మాంద్యాన్ని నిలువరించే చర్యల్లో భాగంగా బడ్జెట్ కేటాయింపుల్ని పెంచాలని నిర్ణయించింది. గురువారంతో ముగిసిన వార్షిక పార్లమెంటు సమావేశం దేశంలోని వివిధ మైనారిటీ జాతులు మాండరిన్ భాషను తప్పనిసరిగా నేర్చుకోవాలని పేర్కొంటూ కొత్త చట్టానికి సమ్మతి తెలిపింది. అమెరికా- ఇజ్రాయెల్‌లు ఇరాన్‌పై దాడులు ఉద్ధృతంగా సాగుతున్న దశలో పార్లమెంటు సమావేశం ఈనెల 5న ప్రారంభమైంది. చైనా పార్లమెంటు నామమాత్రపు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉంటుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న నిర్ణయాలకు ఆమోద ముద్ర వేయడానికే అది పరిమితమైంది.

# ఇరాక్‌లో కుప్పకూలిన యూఎస్ రీఫ్యూయలింగ్ విమానం

అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్టు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్టు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్‌కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్టు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్ కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పనిఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

# మళ్లీ.. జతకట్టారట!



సహజసిద్ధ కథలు, భావోద్వేగ సీన్స్‌తో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక శైలి ఏర్పరచుకున్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. ప్రేమకథలను సహజంగా చెప్పగలడన్న మంచి క్రేజ్ ఆయనకుంది. తాజాగా శేఖర్ కమ్ముల మరోసారి నాగ చైతన్యతో సినిమా చేయబోతున్నట్టు సినీ వర్గాల్లో వినిపిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన లవ్ స్టోరీ మంచి సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే కాంబో మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఫ్యాన్స్‌లో ఆసక్తి నెలకొంది. కొత్త ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ-ప్రొడక్షన్ జరుగుతోందని, షూటింగ్ వచ్చే నెలలో ప్రారంభమయ్యే అవకాశముందని అంటున్నారు. ఈ కథ కూడా భావోద్వేగాలతో కూడిన ప్రేమకథగానే ఉంటుందట. 2021లో విడుదలైన 'లవ్ స్టోరీ' చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కులాంతర ప్రేమ నేపథ్యంతో తెరకెక్కిన సినిమా సమాజంలోని సమస్యలను స్పృశిస్తూ రూపొందించారు. ఈ చిత్రానికి పవన్ అందించిన సంగీతం పెద్ద ప్లస్. 'సారంగదరియా' పాట దేశవ్యాప్తంగా పాపులరైంది. సుమారు 30 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన చిత్రం బాక్సాఫీస్ వద్ద దాదాపు 100 కోట్లకు చేరువగా వసూళ్లు సాధించి కమర్షియల్‌గానూ విజయాన్ని అందుకుంది. దీంతో శేఖర్ కమ్ముల -నాగచైతన్య కాంబినేషన్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఏర్పడింది. ఇప్పుడు మళ్లీ ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా రాబోతుందన్న వార్తలతో సినీ అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

# షాహిద్‌కు రష్మిక జోడీ



బాలీవుడ్ సెన్సేషనల్ హిట్ 'కాక్‌టెయిల్' (2012) చిత్రానికి చాలా గ్యాప్ తర్వాత సీక్వెల్ సిద్ధమవుతోంది. మడాక్ ఫిలింస్ అధినేత దినేష్ విజన్ నిర్మాణంలో 'కాక్‌టెయిల్-2' అంటూ రాబోతున్న చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ప్రతిష్టాత్మక చిత్రంలో షాహిద్ కపూర్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. సినిమాను హోమీ అదాజానియా దర్శకత్వంవహిస్తున్నాడు. మూవీనుంచి ఫస్ట్ లుక్‌ను మార్చి 18న విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ప్రకటించారు. మార్చి 18న 'ధురందర్ ది రివెంజ్' సినిమా ప్రీమియర్స్ ప్రదర్శించబోతుండగా.. ఈ సినిమాతో కలిపి ఫస్ట్‌లుక్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. అంతేకాకుండా, ఈ చిత్ర విడుదలకు కూడా ముహూర్తం ఖరారు చేస్తూ జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్టు చిత్ర బృందం స్పష్టం చేసింది.

# ఇక్కడైనా 'ఫంకీ' క్లిక్కవుతాడా?



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా కయాదు లోహర్ హీరోయిన్‌గా దర్శకుడు అనుదీప్ కేవి తెరకెక్కించిన ఫన్ డ్రామా చిత్రమే "ఫంకీ". డీసెంట్ బజ్ నడుమ రిలీజ్‌కి వచ్చిన సినిమా అనుకున్న అంచనాలుఅయితే రీచ్ కాలేక పోయిం. ఇలా థియేటర్స్‌లో ఒక డిజప్పాయింట్ రన్‌తర్వాత ఫైనల్‌గా ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఈ చిత్రాన్ని పాపులర్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతంచేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఈసినిమా నేటినుంచి అందుబాటులోకి వచ్చింది. మరి ఇక్కడైనా ఆడియెన్స్‌లో క్లిక్ అవుతుందా? లేదా? అనేది చూడాలి. అనుదీప్ గత సినిమా ప్రిన్స్ కూడా థియేటర్స్ తర్వాత ఓటీటీలోకి వచ్చాక ఓ వర్గం ఆడియెన్స్‌ని ఫ్యాన్స్ చేసుకుంది. మరి అలానే ఫంకీకి కూడా జరుగుతుందా? లేదా అనేది వేచి చూడాలి. ప్రస్తుతం ఈ సినిమా పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమ్ అవుతుంది. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ అలాగే శ్రీకార స్టూడియోస్ ఈ సినిమాని నిర్మించారు.

# నాని లైనప్‌లో అట్లూరి ప్రాజెక్టు?

నాచురల్ స్టార్ నాని ఇప్పుడు చేస్తున్న "ది ప్యారడైజ్" సినిమాతో నెక్స్ట్ లెవెల్‌కి వెళ్తోన్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా తర్వాత మరింత క్రేజీ లైనప్‌ని నాని సిద్ధం చేసుకున్నాడు. వీటిలో దర్శకుడు సుజీత్‌తో 'బ్లడీ రోమియో' అనే భారీ చిత్రం చేయనున్నాడు. ఆ సినిమా తదుపరి సినిమా కూడా లాక్ అయినట్టు తాజాగా టాక్ వినిపిస్తోంది. ఈ కాంబినేషన్ కూడా ఒక ఊహించని కలయికే అంటున్నారు. ఈసారి నాని దర్శకుడు వెంకీ అట్లూరితో సినిమా చేయనున్నట్టు టాక్. ఆల్రెడీ నాని కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసినట్టు తెలుస్తోంది. అలాగే ఈ చిత్రాన్ని ఇప్పుడు వెంకీతో వరుసగా సినిమాలు చేస్తున్న యువ నిర్మాత సూర్యదేవర నాగవంశీ కాంబినేషన్‌లో లాక్ చేసినట్టు టాక్. మరి దీనిపై అధికారిక క్లారిటీ బయటకి రావాల్సి ఉంది.




## టికెట్ ధరల పెంపుపై

# 'సుప్రీం' తీర్పు?

సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు సుప్రీంకోర్టులో భారీఊరట లభించింది. గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధిస్తూ సర్వోన్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో సాధారణంగా సినిమా టికెట్ ధరలు పెంచాలంటే విడుదలకు 90 రోజులముందే ప్రభుత్వం జీవో జారీ చేయాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిబంధనల వలన సినిమా నిర్మాణం, విడుదల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం తెలంగాణ హైకోర్టు తీర్పును తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న పాత పద్ధతిలోనే టికెట్ ధరల పెంపు ప్రక్రియను కొనసాగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో త్వరలో విడుదల కాబోయే భారీ బడ్జెట్ చిత్రం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ప్రీమియర్ షోలకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు మార్గం సుగమమైంది.






# ఉత్కంఠ రేపుతున్న డిస్‌క్లోజర్ డే

లెజెండరీ డైరెక్టర్ స్టీవెన్ స్పీల్‌బర్గ్ తనదైన మార్కు సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌తో అందరినీ షాక్‌కి గురిచేస్తున్నాడు. "డిస్క్లోజర్ డే" చిత్రానికి సంబంధించిన అధికారిక ట్రైలర్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'ఈటీ', 'క్లోజ్ ఎన్‌కౌంటర్స్ ఆఫ్ ది థర్డ్ కైండ్', 'ఏఐ'వంటి ఆల్-టైమ్ క్లాసిక్స్ తర్వాత స్పీల్‌బర్గ్ మళ్లీ ఏలియన్స్ నేపథ్యమున్న కథను ఎంచుకోవడం విశేషం. ఈ చిత్రంలో ఎమిలీ బ్లంట్ వాతావరణానికి సంబంధించిన విషయాలను చెప్పే రిపోర్టర్‌గా నటిస్తుండగా, ప్రభుత్వం రహస్యంగా దాచిన గ్రహాంతరవాసుల నిజాలను ప్రపంచానికి వెల్లడించే క్రమంలో ఎదురయ్యే ఉత్కంఠభరిత పరిణామాలను సినిమా చూపించనుంది. ముఖ్యంగా ట్రైలర్‌లో లైవ్ బ్రాడ్‌కాస్టింగ్ సమయంలో ఎమిలీ బ్లంట్ అదృశ్య శక్తుల ప్రభావానికి గురయ్యే సన్నివేశాలు హారర్ మరియు థ్రిల్లింగ్ అనుభూతిని కలిగిస్తున్నాయి. జురాసిక్ పార్క్ రచయిత డేవిడ్ కోయెప్ కథ అందించిన సినిమాకు దిగ్గజ సంగీత దర్శకుడు జాన్ విలియమ్స్ అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. డార్క్ టోన్, మిస్టరీ అంశాలతో నిండిన చిత్రం జూన్ 12న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. స్పీల్‌బర్గ్ మార్కు అద్భుతమైన వీఎఫ్ఎక్స్ మరియు సస్పెన్స్‌తో కూడిన ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# యుద్ధ సమయంలో.. బోర్డర్-2

సన్నీ డియోల్, వరుణ్ ధావన్, ద్జిత్ దోసాంజ్ నటించిన చిత్రం 'బోర్డర్-2'. జనవరిలో విడుదలైన ఈ దేశభక్తి చిత్రం ఎప్పుడెప్పుడు ఓటీటీకి వస్తుందా? అని ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురుచూశారు. తాజాగా దీని ఓటీటీ డేట్ ఫిక్స్ అయిం. మార్చి 20నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. 1997లో విడుదలై సంచలనం సృష్టించిన 'బోర్డర్'కు సీక్వెల్గా వచ్చిన ఈ సినిమాకు అనురాగ్ సింగ్ దర్శకత్వం వహించారు. కథేంటంటే..: తొలి భాగంలాగే 'బోర్డర్-2' కూడా 1971నాటి భారత్ - పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలోనే సాగుతుం. ఇండియాను దెబ్బకొట్టేందుకు పాక్ భూ, జల, వాయుమార్గాల ద్వారా కశ్మీర్, పంజాబ్, గుజరాత్ సరిహద్దులవెంట భారీ దాడులకు యత్నిస్తుం. దీన్ని ముందే పసిగట్టిన భారత ప్రభుత్వం త్రివిధ దళాల్ని యుద్ధానికి రంగంలోకి ంచుతుం. మరి ఈ పోరులో లెఫ్టినెంట్ కల్నల్ ఫతేహ్ సింగ్ ఖేల్కర్ (సన్నీ డియోల్), మేజర్ హోషియార్ సింగ్ దహియా (వరుణ్ ధావన్), లెఫ్టినెంట్ కమాండర్ ఎంఎస్ రావత్ (అహాన్ శెట్టి), ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్ నిర్మల్ జిత్ సింగ్ సెఖోన్ (ద్జిత్ దోసాంజ్) ఎలాంటి ధైర్యసాహసాలు ప్రదర్శించారు? పాక్ సైన్యాన్ని ఎలా మట్టికరిపించారు? ఈ క్రమంలో ఎదుర్కొన్న సవాళ్లేంటి? అన్న మిగిలిన కథ.

